VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI
QEAC No. E334
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
91(40) 27628184, 27674037
victoria.ashoknagar@gmail.com
//www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

సంపుటి: 5 సంచిక: 12, పేజీలు - 08
బుధవారం, జూన్ 11, 2025 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## ఐరాస తీరుపై భారత్ తీవ్ర అసంతృప్తి

2లో..



## ఎన్సీపీ చీలిక కలలో కూడా ఊహించలేదు

2లో..



## ఆర్టీసీ బస్‌పాస్ ధరల పెంపుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర నిరసన

- ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

2లో..



## ఎంఎస్ ధోనీకి అరుదైన గౌరవం

2లో..

# స్థలం కొనటం గగనం

- హైదరాబాద్ లో భూములు కొనలేమా..?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ అంటేనే భూముల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండవు. కేవలం తెలంగాణకు రాజధాని మాత్రమే కాదు. అంతకు మించి పర్యాటక కేంద్రం హెల్త్ సిటీ. టెక్ నగరం ఇలా అన్ని హంగులున్న హైదరాబాద్ లో నివాసం ఏర్పాటు చేసుకోవాలని అందరూ భావిస్తారు. మరోక వైపు వాతావరణం కూడా రా రమ్మని పిలుస్తుంటుంది. ఈ సమయంలో గత పదేళ్ల నుంచి హైదరాబాద్ లో ఖాళీ స్థలాల ధరలు రెట్టింపు కాదు ఆరింతలయ్యాయనే చెప్పాలి. ఎవరో కోటీశ్వరులకు మినహా సాధారణ, మధ్యతరగతి ప్రజలతో పాటు వేతన జీవులు కూడా ఇక్కడ ఇల్లు నిర్మించుకోవడానికి భూములు కొనుగోలు చేయలేని పరిస్థితి ఉంది. అలాంటి నేపథ్యంలో హైదరాబాద్ జనాభా ఇప్పటికే కోటిన్నరకు దగ్గరలో ఉంది.

### నడిబొడ్డున కొనాలంటే..

ఇక హైదరాబాద్ నగర శివార్లలో ధరలు కొంత అందుబాటులో ఉన్నా నగరం నడిబొడ్డున భూములు కొనుగోలు చేయాలంటే కోట్లు వెచ్చించాల్సిన పరిస్థితి.

అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రో రైలు సర్వీసులు, ఫ్లైఓవర్లు ఇలా అన్ని హంగులున్న హైదరాబాద్ లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడానికి అనేక మంది ముందుకు వస్తున్నారు. అయితే హైదరాబాద్ లోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కోకాపేట్, మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, కూకట్ పల్లి వరకూ అసలు భూముల కొనుగోలు చేయలేని పరిస్థితి. ఇక వ్యాపారాలు చేసుకుందామని వచ్చే వారు సయితం రెంట్ కు తీసుకోవాలే తప్ప సొంతంగా దుకాణాలను కొనుగోలు చేయడానికి అవసరమైన స్థలాన్ని కొనుగోలు చేయడం అసాధ్యమనే చెప్పాలి.

### బేగంబజార్ లో ధరలు అన్నింటికన్నా..

అన్నింటికి మించి బేగంబజార్ వ్యాపారాలకు నెలవు. ఇక్కడ గజం భూమి ధర పది లక్షలకు పైగానే పలుకుతుంది. అదీ సందుల్లో అయితే. మెయిన్ రోడ్డులో ఉన్న బేగం బజార్ లోయితే గజం ఇరవై నుంచి

2లో..

# పాకిస్తాన్ కాదది ‘టెర్రరిస్తాన్’

- ఉగ్రవాదంతో అన్ని దేశాలకు ముప్పు పొంచి ఉంది

- ఉగ్రవాదం ప్రపంచ సమస్య.. రెండు దేశాల మధ్యది కాదన్న జైశంకర్
- అనేక ఉగ్రదాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయన్న కేంద్ర మంత్రి
- ఐరోపా పర్యటనలో భారత సంతతి ప్రజలతో విదేశాంగ మంత్రి జైశంకర్ సమావేశం
- కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా మార్చుకున్నాయన్న జైశంకర్




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఉగ్రవాదంతో పాటు అణ్వస్త్రాలతో బెదిరింపులపై జీరో టోలరెన్స్ ఉండాలని భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. యూరప్‌లో అధికారిక పర్యటనలో ఉన్న జైశంకర్ ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న దాయాది పాకిస్తాన్‌ను ‘టెర్రరిస్తాన్’ అని సంబోధించారు. ఉగ్రవాదులకు ఆవాసం కనుక ఆ దేశాన్ని టెర్రరిస్తాన్ అనడంలో ఏ తప్పు లేదన్నారు. ఉగ్రవాదం అనేది కేవలం భారతదేశం, పాకిస్తాన్ మధ్య కానే కాదని, ప్రపంచ దేశాలకు పొంచి ఉన్న ముప్పుగా అభివర్ణించారు. ఉగ్రదాడులకు అవకాశం లేకుండా చేయాలన్న ఉద్దేశంతోనే భారత బలగాలు పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూలోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ ద్వారా దాడిచేశాయన్నారు.

2లో..

### కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణకు

# బీఆర్ఎస్ రెడీ

- భారీ బలప్రదర్శనకు ఏర్పాట్లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ముందు నేడు హాజరు కాబోతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై, బూర్గుల రామకృష్ణారావు భవన్ లో జరుగనున్న పీ సీ ఘోష్ కమిషన్ విచారణకు, నేడు ఉదయం 11.30 గంటలకు హాజరు కానున్నారు. ఉదయమే ఆయన ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుంచి తెలంగాణ భవన్ కు చేరుకుంటారు. ఉదయం ఎనిమిది గంటలకు తెలంగాణ భవన్ కు చేరుకునే అవకాశం ఉంది. అక్కడ ముఖ్య నేతలతో సమావేశం అవుతారు. అక్కడ్నుంచి

2లో..

# నేరగాళ్లకు వణుకు పుట్టాలి

- పోలీసులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

- గంజాయి ముఠాల అణచివేతకు పోలీసులకు సీఎం చంద్రబాబు పూర్తి స్వేచ్ఛ
- అనంతపురం ఘటనలపై తీవ్ర ఆవేదన, నిందితులకు వెంటనే శిక్షలు పడేలా చర్యలు
- మహిళలపై నేరాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు సూచన
- గత ప్రభుత్వంలో నేరగాళ్లపై నియంత్రణ కొరవడిందని సీఎం వ్యాఖ్య

**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో మహిళలు, బాలికలపై దాడులకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని, గంజాయి ముఠాల ఆగడాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని, వంద శాతం మార్పు కనిపించాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో రాష్ట్ర డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఇతర ఉన్నతాధికారులతో శాంతిభద్రతల అంశంపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఇటీవల

2లో..



### విద్యుత్ ఉద్యోగులకు

# రూ.1 కోటి ప్రమాద భీమా

- ఎస్‌బీఐతో కుదిరిన ఒప్పందం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** విద్యుత్ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలోని 50 వేల మంది విద్యుత్ ఉద్యోగులకు రూ.1 కోటి ప్రమాద బీమా సౌకర్యం కల్పించారు. ఇన్సూరెన్స్ పథకం కోసం బ్యాంకర్లతో ఒప్పందం చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమం అని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాభవన్లో విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా బ్యాంకర్లతో

2లో..




### కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్‌పై

# జగన్ ఆగ్రహం

- మహిళల గౌరవం పేరుతో టీడీపీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపణ
- చంద్రబాబు, బాలకృష్ణ గత వ్యాఖ్యలను గుర్తుచేసిన జగన్
- హామీల వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకే చంద్రబాబు యత్నం అంటూ విమర్శలు

2లో..



### ఢిల్లీకెక్కిన

# తెలంగాణ రాజకీయం

- వరుసగా క్యూ కట్టిన మంత్రులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మంత్రివర్గ విస్తరణ తర్వాత ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి 2 రోజులుగా అక్కడే మకాం వేశారు. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతోపాటు ఇప్పటికే ఉన్న మంత్రుల వద్ద ఉన్న శాఖల మార్పునకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌తో సుదీర్ఘ చర్చలు జరుపుతున్నట్లు హస్తం పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే తాజాగా

3లో..

# మాన్సూన్ విధుల్లో కీలక మార్పు

- జీహెచ్ఎంసీ టీమ్స్ హైడ్రాకు బదిలీ

- హైదరాబాద్‌లో వర్షాకాల అత్యవసర బాధ్యతలు ఇకపై హైడ్రా పర్యవేక్షణలో!
- ప్రభుత్వ ఆదేశాలతో విపత్తు నిర్వహణ మొత్తం ఒకే గొడుగు కిందకు
- జీహెచ్ఎంసీ మాన్సూన్ అత్యవసర బృందాలు హైడ్రాకు బదిలీ
- నగరంలో 300 ప్రాంతాల్లో వరదనీరు నిలుస్తోందని గుర్తింపు

2లో..



## స్వర్ణాంధ్ర సంస్కరణలకు టాస్క్‌ఫోర్స్

3లో..



### కొమ్మినేని శ్రీనివాసరావుకు

2లో..

# 14 రోజుల రిమాండ్

- గుంటూరు జిల్లా జైలుకు తరలించిన అధికారులు



# ఐరాస తీరుపై భారత్ తీవ్ర అసంతృప్తి

### - రాజ్‌నాథ్ సింగ్ విమర్శలు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఐక్యరాజ్యసమితి (ఐరాస) తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా, ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్ వైఖరిని ప్రస్తావిస్తూ, అలాంటి దేశానికి ఐరాస భద్రతా మండలి ఉగ్రవాద నిరోధక ప్యానెల్‌లో వైస్ ఛైర్మన్ పదవి ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. మంగళవారం డెహ్రాడూన్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాల నిర్మూలన అంశంపై మాట్లాడుతూ రాజ్‌నాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో 9/11 దాడుల అనంతరం ఏర్పాటైన ఉగ్రవాద నిరోధక ప్యానెల్‌కు పాకిస్థాన్‌ను వైస్ ఛైర్మన్ గా నియమించడం హాస్యాస్పదంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. “ఆ దాడికి సూత్రధారి అయిన వ్యక్తికి పాకిస్థాన్ ఆశ్రయం కల్పించిందన్న విషయం అందరికీ తెలుసు. ఇది పాలకు పిల్లిని కాపలా పెట్టినట్టుగా ఉంది” అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ భద్రతకు సంబంధించిన విషయాల్లో ప్రభుత్వ వైఖరి మరియు కార్యాచరణ పద్ధతిని మార్చిందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. దీనికి తాజా, ఉత్తమ ఉదాహరణ ‘ఆపరేషన్ సింధూర్’ అని, ఇది భారతదేశ చరిత్రలోనే ఉగ్రవాదంపై జరిగిన అతిపెద్ద చర్య అని ఆయన అభివర్ణించారు. పాకిస్థాన్‌ను ఉగ్రవాదానికి తండ్రి (ఫాదర్ ఆఫ్ టెర్రరిజం) గా అభివర్ణించిన రాజ్‌నాథ్, ఆ దేశం ఎప్పుడూ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, వారికి శిక్షణ ఇస్తూ, అనేక రకాలుగా తన గడ్డపై సహాయం అందిస్తోందని ఆరోపించారు. ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నిర్మూలించాలంటే, “ఈ రోజు ప్రపంచంలో ఉగ్రవాదానికి నిధులు సమకూర్చి, ఆశ్రయం కల్పిస్తున్న దేశాలను బహిర్గతం చేయడం కూడా చాలా ముఖ్యం” అని ఆయన నొక్కి చెప్పారు. పాకిస్థాన్‌కు లభించే ఆర్థిక సహాయంలో పెద్ద భాగం ఉగ్రవాదంపైనే ఖర్చు అవుతోందని, ఈ విషయంపై ప్రపంచం ఇప్పుడు మేల్కొంటోందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అయితే, ఉగ్రవాదంపై పోరులో పెద్ద బాధ్యత కలిగిన ఐక్యరాజ్యసమితి ఈ విషయంలో ఒకే మాటపై నిలబడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. “దురదృష్టవశాత్తు, ఇటీవలి సంవత్సరాలలో ఐరాస తీసుకున్న అనేక నిర్ణయాలు ప్రశ్నార్థకంగా మారాయి” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎన్సీపీ చీలిక కలలో కూడా

# ఊహించలేదు

### - శరద్ పవార్ ఆవేదన

పూణె (ప్రశ్న న్యూస్) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) రెండుగా చీలిన పరిణామం తనను తీవ్రంగా కలచివేసిందని, పార్టీ ఇలా ముక్కలవుతుందని కలలో కూడా ఊహించలేదని ఎన్సీపీ (శరద్ పవార్) వర్గం అధ్యక్షుడు శరద్ పవార్ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పుణెలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పార్టీ చీలిపోయినప్పటికీ, మొక్కవోని దీక్షతో సవాళ్లను ఎదుర్కొంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్న నాయకులు, కార్యకర్తలను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. పార్టీ ఆరంభం నుంచి ఎన్నో ఒడిదొడుకులను, సవాళ్లను ఎదుర్కొందని శరద్ పవార్ గుర్తుచేశారు. అయినప్పటికీ, నిరుత్సాహపడకుండా పార్టీని నిలబెట్టుకున్నామని తెలిపారు. “కొద్ది మంది వ్యక్తుల విభిన్న భావజాలాల కారణంగా పార్టీ విడిపోయింది. దీని గురించి ఎక్కువగా మాట్లాడాలనుకోవడం లేదు. పార్టీ సిద్ధాంతాలపై విశ్వాసం ఉన్నవారే పార్టీలో కొనసాగుతారు” అని శరద్ పవార్ పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో సరికొత్త రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటాయని ఆయన జోస్యం చెప్పారు. పార్టీలోకి ఎవరు వస్తున్నారు, ఎవరు వెళ్లిపోతున్నారు అనే విషయాలను పట్టించుకోవద్దని, అందరూ కలిసికట్టుగా ప్రజలను ఏకం చేయగలిగితే ఎలాంటి సమస్యలూ దరిచేరవని పార్టీ శ్రేణులకు హితవు పలికారు. “చాలా మంది నాయకులు ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నారు. వారే పార్టీకి అసలైన బలం, బలగం. అధికారం గురించి ఆలోచించవద్దు. మనమంతా ఐక్యంగా ఉంటే, అధికారమే మనల్ని అనుసరిస్తుంది” అని పవార్ ఉద్బోధించారు. మరో రెండు, మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని, పార్టీ నాయకులంతా క్రియాశీలకంగా పాల్గొని మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని శరద్ పవార్ పిలుపునిచ్చారు. ఎన్సీపీ (ఎస్పీ) కొత్త తరం నాయకులను తయారు చేసేందుకు కృషి చేస్తోందని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయని, ఏయే ప్రాంతాల్లో మహిళా అభ్యర్థులను నిలబెడితే ప్రయోజనకరంగా ఉంటుందో అంచనా వేసి ప్రణాళికలు రచించాలని సూచించారు.

## ఆర్టీసీ బస్‌పాస్ ధరల పెంపుపై

# ఎమ్మెల్సీ కవిత తీవ్ర నిరసన

### - ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లోని ఆర్టీసీ బస్‌భవన్ వద్ద మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బస్‌పాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఆ సంస్థ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. బస్‌భవన్‌ను ముట్టడించి, పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. ఎమ్మెల్సీ కవితతో పాటు పలువురు జాగృతి కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కవితను చంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బస్‌పాస్ ధరలు పెంచి సామాన్యులపై తీవ్రమైన భారం మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. “ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల విద్యార్థులు, తక్కువ వేతనాలు పొందే ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడతారు. ఈ ధరల పెంపుతో ప్రయాణికుడిపై నెలకు సుమారు 300 రూపాయలకు పైగా అదనపు భారం పడే అవకాశం ఉంది” అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వం అలవాటు పడిపోయిందని ఆరోపించారు. అంతేకాకుండా, విద్యార్థుల సౌకర్యార్థం అనేక మార్గాలలో తగినన్ని బస్సులు నడపడం లేదని తమ దృష్టికి ఫిర్యాదులు వస్తున్నాయని కవిత తెలిపారుద

## ఎంఎస్ ధోనీకి

# అరుదైన గౌరవం

### - ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీకి అరుదైన గౌరవం దక్కింది. టీమిండియా మూడు వరల్డ్‌కప్‌లు అందించిన మిస్టర్ కూల్‌కు ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కింది. ఏడుగురు ఆటగాళ్లతో కొత్తగా ప్రకటించిన ఈ జాబితాలో ధోనీకి అవకాశం కల్పించారు. లండన్ వేదికగా సోమవారం ప్రకటించిన ఈ జాబితాలో ఎంఎస్ ధోనీతో పాటు ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాడు మాథ్యూ హేడెన్, సౌతాఫ్రికా స్టార్ ప్లేయర్స్ గ్రేమ్ స్మిత్, హాషీమ్ ఆమ్లా, న్యూజిలాండ్ ప్లేయర్ డానియల్ వెటోరి, ఇంగ్లండ్ మహిళా క్రికెటర్ సారా టేలర్, పాకిస్తాన్‌కు చెందిన సనాకు ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కింది. మహేంద్ర సింగ్ ధోనీ కెప్టెన్సీలో టీమిండియా మూడు ఐసీసీ ట్రోఫీలను సొంతం చేసుకుంది.

2007లో టీ20 వరల్డ్ కప్, 2011లో వన్డే వరల్డ్‌కప్, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీని టీమిండియా సొంతం చేసుకుంది. 2019 వన్డే వరల్డ్ కప్ తర్వాత క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ధోనీ.. కేవలం ఐపీఎల్‌లో మాత్రమే ఆడుతున్నాడు. ధోనీ తన కెరీర్‌లో మూడు ఫార్మాట్లలో కలిపి మొత్తం 17,266 పరుగులు చేశాడు. ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కడంపై ధోనీ కూడా స్పందించాడు. ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కడం చాలా గౌరవంగా ఉందన్నాడు. దిగ్గజ ఆటగాళ్లతో పాటు తన పేరును కూడా గుర్తుంచుకోవడం ఎప్పటికీ నిలిచిపోయే అనుభూతి అంటూ ఆనందం వ్యక్తం చేశాడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెటర్ల సహకారాన్ని గుర్తించి అందులో తన పేరును కూడా చేర్చడాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని చెప్పాడు.ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కించుకున్న 11వ భారతీయుడిగా ఎంఎస్ ధోనీ నిలిచాడు. ధోనీ కంటే ముందు పది మంది భారతీయ క్రికెటర్లు ఇందులో చోటు దక్కించుకున్నారు. సచిన్ టెండూల్కర్, వీరేంద్ర సెహ్వాగ్‌తో పాటు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్ కూడా ఈ గౌరవాన్ని అందుకున్నారు. 2009లో తొలిసారిగా బిషన్ బేడి, కపిల్ దేవ్, సునీల్ గావస్కర్ ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కించుకున్నారు. 2015లో అనిల్ కుంబ్లే, 2018లో రాహుల్ ద్రవిడ్, 2019లో సచిన్ టెండూల్కర్, 2021లో వినూ మన్కడ్, 2023లో డయానా ఎడుల్జీ, వీరేంద్ర సెహ్వాగ్, నీతు డేవిడ్, 2025లో ఎంఎస్ ధోనీ ఈ గౌరవం పొందారు.

# స్థలం కొనటం గగనం

ఇరవై ఐదు లక్షల రూపాయలు పలుకుతుంది. కొత్తగా స్థలాలు ఇక్కడ పుట్టుకు రావు. ఉన్న స్థలాలే ఎవరైనా విక్రయిస్తే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే శిథిలావస్థకు చేరిన భవనాలను విక్రయిస్తే వాటిని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అంటే చిన్న దుకాణం బేగంబజార్ లో పెట్టాలంటే కోట్ల రూపాయలు వెచ్చించాల్సిందే. అందుకే ఇక్కడ ఓల్డ్ బిల్డింగ్స్ కు ఎక్కువగా విక్రయానికి వస్తుంటాయి. దీంతో వేలంపాట నిర్వహించి మరీ కొనుగోలు చేస్తుంటారు.

### నగరం విస్తరించడంతో..

దీంతో పాటు ఎక్కడికక్కడ వ్యాపారాలు విస్తరించాయి. కార్పొరేట్ సంస్థలు కూడా ఒక్క చోట మాత్రమే కాకుండా నగరంలో నలుమూలల తమ శాఖలను ప్రారంభిస్తున్నాయి. ఎక్కువగా కార్పొరేట్ సంస్థలు, హోటల్స్, జ్యుయలరీ దుకాణాలు, వస్త్ర దుకాణాలు అద్దె ప్రాతిపదికన మాత్రమే చెల్లిస్తూ తమ వ్యాపారాలను నిర్వహిస్తున్నారు. ఈ సమయంలోనే దాదాపు కూకట్ పల్లి, బంజారాహిల్స్, అమీర్ పేట్, లక్డీకాపూల్, మెహదీపట్నం, కొండాపూర్, మాదాపూర్, దిల్ సుఖ్ నగర్, మలక్ పేట్, అబిడ్స్ వంటి ప్రాంతాల్లో ధరలు మామూలుగా పెరగలేదు. దీంతో హైదరాబాద్ నగరం విస్తరించినా ఎక్కడికక్కడ దుకాణలు పెరగడంతో పాటు జనాభా పెరగడంతోపాటు, రోజువారీ ప్రజలు వచ్చే సంఖ్య ఎక్కువగా ఉండటంతో భూముల ధరలు రెక్కలు వచ్చాయి.

# పాకిస్తాన్ కాదది ‘టెర్రరిస్తాన్’

బెల్జియంలోని బ్రస్సెల్స్‌లో యూరోపియన్ యూనియన్ విదేశీ వ్యవహారాలు, భద్రతా విధానానికి హై రిప్రజెంటేటివ్ కజా కల్లాస్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ “టెర్రరిజం అనేది రెండు దేశాల మధ్య వివాదం కాదు. ఇది వాస్తవానికి ప్రపంచ దేశాలకు పొంచి ఉన్న ముప్పు. కనుక మీరు దీన్ని ఇండియా–పాకిస్తాన్ మధ్య వివాదంలా కాకుండా ‘ఇండియా–టెర్రరిస్తాన్’ మధ్య వివాదంగా భావించాలని కోరారు.ఉగ్రవాదంపై అంతర్జాతీయ సహకారం కోరారు. పలు అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు ప్రజల్లో అవగాహనను మరింత పెంచాలని జైశంకర్ కోరారు. అణ్వస్త్ర బెదిరింపులకు ప్రపంచ సమాజం ఎప్పుడూ లొంగకూడదని, ఉగ్రవాదంపై పోరాటంలోనూ వెనకడుకు వేయకూడదని ఆయన అన్నారు. “ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిపై భావవ్యక్తీకరణలోనూ ఎలాంటి సహనం అవసరం లేదని మేం గట్టిగా నమ్ముతున్నాం. పాక్ లాంటి దేశాలు చేసే అణ్వస్త్ర బెదిరింపులకు ఎప్పుడూ లొంగకూడదు. ఇది ప్రపంచ సమాజానికి పొంచి ఉన్న ముప్పు. కనుక ఉగ్రవాదం లాంటి విషయాల్లో భారత్‌కు అంతర్జాతీయ సహకారంతో పాటు ఆయా దేశాలకు అవగాహన ఉండటం చాలా అవసరం” అని జైశంకర్ అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాద దాడిలో ఓ నేపాలీ సహా 26 మంది మరణించారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాక్, పీఓకేలో ఉన్న 9 ఉగ్రవాద శిబిరాలను నాశనం చేసింది. ఆపై పాక్ సరిహద్దుల్లో భారత్ మీద డ్రోన్ దాడులు చేసింది. భారత బలగాలు పాక్ నుంచి వచ్చిన డ్రోన్లు, ఫైటర్ జెట్లను వచ్చినవి వచ్చినట్లు గాల్లోని పేల్చేసి పాక్ కుయుక్తులను తిప్పి కొట్టాయి. పాకిస్తాన్ అనేది ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తుంది. మేం ఉగ్రవాదాన్ని సంహించం. “వారు ఎక్కడ ఉన్నా మాకు అనవసరం. వారు పాకిస్తాన్‌లో మరింత దూరంగా ఉంటే, మేము పాకిస్తాన్‌లో అంత లోతుగా వెళ్లి ఉగ్రవాదుల్ని ఏరివేస్తాం. సంఘర్షణకు మూల కారణాలు మారలేదు. ఉగ్రవాదులకు పాక్ ఆవాసంగా మారిందని జైశంకర్ వ్యాఖ్యానించారు.

# నేరగాళ్లకు వణుకు పుట్టాలి

అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, రామగిరి మండలంలో బాలికపై సామూహిక అత్యాచారం, ఏడుగురాళ్లపల్లిలో బాలికపై జరిగిన అఘాయిత్యం ఘటనలపై ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసుల పూర్వాపరాలను అడిగి తెలుసుకున్న ఆయన, నిందితులకు తక్షణమే శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దర్యాప్తును వేగవంతం చేసి, ఛార్జ్‌షీట్ దాఖలు చేసి, ట్రయల్స్ త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. పక్కా ఆధారాలు సేకరించి, నిందితులకు అత్యంత కఠిన శిక్షలు పడేలా చూడాలని తెలిపారు. “ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడే పరిస్థితి తీసుకురావాలి.

నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలి” అని సీఎం అన్నారు. గత ఐదేళ్లలో నేరగాళ్లపై సరైన నియంత్రణ లేకపోవడం, గంజాయి, డ్రగ్స్ వంటి వాటిపై ఉదాసీనత వల్లే నేరగాళ్లు రెచ్చిపోయారని, ఆ పాత అలవాట్లను కొందరు ఇంకా మానడం లేదని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వారిని నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైతే ముందస్తుగా అదుపులోకి తీసుకుని హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. ఇదిలా ఉండగా, అనంతపురం జిల్లాలో యువతి హత్య ఘటనపై జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా స్పందించింది. ఘటనపై తీసుకున్న చర్యలను మూడు రోజుల్లోగా నివేదించాలని ఏపీ డీజీపీకి లేఖ రాసింది. ఉమ్మడి అనంతపురం జిల్లా రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై కొన్నేళ్లుగా అత్యాచారం జరుగుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి రాగా, ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు, పరారీలో ఉన్న మిగతా వారిని త్వరలో పట్టుకుంటామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ తెలిపారు.

# కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణకు బీఆర్ఎస్ రెడీ

ర్యాలీగా బీఆర్కే భవన్ కు వెళ్లే అవకాశాలు ఉన్నాయి.

### రాజకీయంగా ఎదుర్కోవాలని డిసైడ్ అయిన బీఆర్ఎస్

ఇది రాజకీయ పరమైన కేసుగా భావిస్తున్న బీఆర్ఎస్ రాజకీయంగానే ఎదుర్కోవాలని వ్యూహం సిద్ధం చేసుకున్నట్లుగా భావిస్తున్నారు. ఇప్పటికే పార్టీ కార్యకర్తలకు అంతర్గతంగా సమాచారం ఇచ్చారు. ఉదయం కల్లా హైదరాబాద్ చేరుకోవాలని సమాచారం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తల్ని మోహరించాలని నిర్ణయించారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ వద్దకు ఎవరూ రావాల్సిన అవసరం లేదని తెలంగాణ భవన్ వద్దకు చేరుకోవాలని పిలుపునిచ్చినట్లుగా చెబుతున్నారు. కేసీఆర్ విచారణ గంట నుంచి రెండు గంటలు సాగే అవకాశం ఉంది. ఈ లోపు హైదరాబాద్ మొత్తం బలప్రదర్శన చేయాలని ప్లాన్ చేసుకుంటున్నట్లుగా చెబుతున్నారు.

### ఇన్ కెమెరాలో కేసీఆర్ స్టేట్ మెంట్ రికార్డు

ఇప్పటి వరకూ సాక్షుల్ని బహిరంగ విచారణ చేశారు. ఓపెన్ కోర్టు కాకుండా ఇన్ కెమెరా ముందు విచారణకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. మాజీ ముఖ్యమంత్రి హోదాలో విచారణకు హాజరయ్యేలా అవకాశం కమిషన్ కల్పించినట్లుగా తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్ ఇప్పటికే ఇంజినీర్లతో పాటు ప్రాజెక్టు నిర్మాణంలో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరినీ ప్రశ్నించింది. హరీష్ రావు, ఈటల రాజేందర్ కూడా హాజరయ్యారు. చివరికి కేసీఆర్ హాజరువుతున్నారు. కేసీఆర్ చుట్టూనే ఈ విచారణ జరుగుతోంది కాబట్టి ఆయన ఎలాంటి సమాధానాలు ఇస్తారన్నది ఆసక్తికరం.

### భారీ బలప్రదర్శనకు నిర్ణయం

ఈ కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవ్వాలని నిర్ణయించడమే కీలకమని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కమిషన్ చట్టబద్ధతను ప్రశ్నిస్తూ కోర్టుకు వెళ్లే అవకాశం ఉన్నా అలా చేయడం వల్ల వ్యతిరేక ప్రచారం జరిగే అవకాశం ఉందన్న కారణంగా ఆయన విచారణకు హాజరవుతున్నారు. కాళేశ్వరం కమిషన్ ప్రధానంగా అడిగే అవకాశం ఉన్న విషయాలపై ఇప్పటికే కేసీఆర్ కసరత్తు చేశారు. ఆయన ఏం సమాధానాలిచ్చినా అవి బయటకు వచ్చే అవకాశం లేదు.లీకులు మాత్రమే వస్తాయి. ఈ కేసు పూర్తిగా రాజకీయ కక్ష పూరితమన్న అభిప్రాయాన్ని ప్రజల్లోకి పంపాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. అందుకే బలప్రదర్శనను ఓ అవకాశంగా ఉపయోగించుకుంటున్నట్లుగా తెలుస్తోంది.

# ఏ శాఖ ఇచ్చినా

## సమర్ధవంతంగా పని చేస్తా

**సిద్దిపేట** హైదరాబాద్ నుంచి ధర్మపురి వెళ్తూన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి సిద్దిపేట పొన్నాల వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ శాఖ ఇచ్చిన సమర్ధవంతంగా పనిచేస్తా.

అందరి ఆశీర్వాదంతో సామాన్యుడైన నాకు మంత్రి పదవి లభించింది. కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాల ప్రజలకు సోషల్ జస్టిస్ గా మంత్రి వర్గ విస్తరణ జరిగింది. దేశంలో ఏ రాష్ట్రంలో ఏ సీఎం చేయని విధంగా అన్ని వర్గాల ను సమన్యాయం చేసేలా మంత్రి వర్గ విస్తరణ చేశారని అన్నారు. మేము చెప్పిందే చేస్తాం అదే కాంగ్రెస్ పార్టీ నినాదమన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు రూ.1 కోటి ప్రమాద భీమా

మంగళవారం ఒప్పందం అనంతరం సభలో పాల్గొని ఆయన ప్రసంగించారు.

### - జీడీపీకి ఇంధనంగా విద్యుత్ శాఖ

భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే సంస్థల్లో విద్యుత్ సంస్థ కీలకం. ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది కుటుంబాలు, వారి యోగ క్షేమాల గురించి ఆలోచించి ఈ ప్రమాద బీమా పథకం తీసుకొచ్చాం. ఈ నిర్ణయం వ్యక్తిగతంగా నాకు బాగా తృప్తిని ఇచ్చింది. విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులు ఎంతగానో శ్రమిస్తారు. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో తమ ప్రాణాలు అడ్డంపెట్టి విధుల్లో పాల్గొంటారు. అందుకే వారి కుటుంబాల యోగక్షేమాల కోసం ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకువచ్చాం. రాష్ట్ర జిడిపి పెరుగుదలకు ఇందనంగా ఉపయోగపడే ప్రధాన శాఖ విద్యుత్ శాఖ.లైన్ మెన్ మొదలు సీఎండీ స్థాయి వరకు పనిచేసే ఉద్యోగులకు ఇతర శాఖల ఉద్యోగుల తరహాలోనే కుటుంబాలు ఉంటాయి. వారి హోదాలు వేరైనా కుటుంబం విషయం వచ్చేసరికి వారికి అనుబంధం, బాధ్యత ఉంటుందన్నారు. అనుకోని ప్రమాదం జరిగి ఇంటి పెద్దకు ఊహించని పరిస్థితిలో ఉంటే ఆ కుటుంబం తలకిందులవుతుంది. ఆ పరిస్థితులు ఏర్పడ వద్దని కోరుకుంటున్నాం. అయితే అనుకోకుండా ఏమైనా జరిగితే ఆ కుటుంబాలు కఠిన పరిస్థితులు ఎదుర్కోకుండా ఉండడానికే ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకొచ్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

### ఇన్సూరెన్స్, లోన్ సౌకర్యం సైతం

‘విద్యుత్తు సిబ్బందిలో నమ్మకం, ఆత్మస్థైర్యం ఇవ్వడం కోసం ఈ పథకాన్ని తీసుకువచ్చాం. ఇలాంటి చర్యలతో ప్రభుత్వం పైన నమ్మకం కలుగుతుంది. ఎస్‌బీఐలో ఖాతా తెరిచిన విద్యుత్ ఉద్యోగులకు కేవలం ప్రమాద బీమానే కాకుండా పెళ్లి, చదువుకు ఆర్థిక సహాయంలో లోన్స్ ఇచ్చి చేయూతను ఇవ్వనున్నారు. అనుకోని ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి 80 లక్షల పరిహారం వస్తుంది. ఈ ఖాతా తెరిచిన ఉద్యోగులు అకౌంట్ లో జీరో బ్యాలెన్స్ ఉన్నా సేవలు వినియోగించుకోవచ్చు, చెక్ బుక్, ఏటీఎం కార్డు లాంటి సేవల పైన ఎటువంటి చార్జెస్ ఉండవు. సహజ మరణం పొందితే 10 లక్షల వరకు ప్రమాద బీమా ఉంటుంది. ఉద్యోగితోపాటు నలుగురు కుటుంబ సభ్యులకు కలిపి 20 లక్షల వరకు బీమా సౌకర్యం వర్తిస్తుందని’ భట్టి విక్రమార్క తెలిపారు.

### గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

ఏ ఉత్పత్తి జరగాలన్నా విద్యుత్ అనివార్యం, రాష్ట్ర దేశ అభివృద్ధికి అత్యంత ఎక్కువగా ఉపయోగపడే శాఖ విద్యుత్ శాఖ. మనిషి బతకడానికి అవసరమయ్యే ఆక్సిజన్ కొద్దిసేపు ఆగితే ఎంత ప్రమాదమో విద్యుత్ సరఫరా కొద్దిసేపు ఆగినా ప్రమాదం అన్న పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి. 2023 తో పోలిస్తే 2025లో డిమాండ్ 17,162 మెగావాట్లు వచ్చింది. 2000 మెగావాట్ల డిమాండ్ అదనంగా పెరిగింది. 2025 న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీ తెచ్చాం. విద్యుత్ వాడుకోవడమే కాకుండా దేశవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వనరుల సమీకరణకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. 2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# మాన్సూన్ విధుల్లో కీలక మార్పు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలో వర్షాకాలంలో తలెత్తే అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడంలో కీలక మార్పు చోటుచేసుకుంది. ఇకపై ఈ బాధ్యతలను హైడ్రా పర్యవేక్షించనుంది. విపత్తు నిర్వహణకు సంబంధించిన అన్ని కార్యకలాపాలు ఒకే గొడుగు కింద ఉండాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటివరకు సేవలందించిన మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలను ఇకపై హైడ్రాకు అప్పగించినట్లు ఆయన మీడియాకు వివరించారు. గతంలో ఈ మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలపై సరైన పర్యవేక్షణ ఉండేది కాదని రంగనాథ్ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగర పరిధిలో దాదాపు 300 ప్రాంతాల్లో వర్షం కురిసినప్పుడు వరద నీరు నిలిచిపోతోందని ఆయన తెలిపారు. “చెరువులు, నాలాల్లోకి వరద నీటిని మళ్లించే వ్యవస్థ కూడా గతంలో సమర్థవంతంగా పనిచేయలేదు. ఈ కారణంగా అనేక ప్రాంతాలు ముంపునకు గురయ్యేవి” అని రంగనాథ్ పేర్కొన్నారు. ఈ సమస్యలను అధిగమించేందుకు, వరద నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, అక్కడ చేపట్టాల్సిన చర్యలపై ఒక ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసినట్లు కమిషనర్ వెల్లడించారు. “ఈ ఏడాది వర్షాకాలంలో నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటాం” అని రంగనాథ్ హామీ ఇచ్చారు. ఈ నూతన విధానంతో వర్షాకాలంలో ఎదురయ్యే సవాళ్లను మరింత సమర్థవంతంగా ఎదుర్కోగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్‌పై జగన్ ఆగ్రహం

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ రాజకీయాల్లో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా అమరావతిలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో జర్నలిస్ట్ కృష్ణంరాజుతో పాటు సాక్షి టీవీలో డిబేట్ నిర్వహించిన మరో జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుపై కేసులు నమోదు చేసిన ప్రభుత్వం దూకుడుగా ముందుకెళ్తోంది. ఇదే క్రమంలో కొమ్మినేనిని అరెస్టు చేసి జైలుకు కూడా పంపారు. తాజా పరిణామాలపై వైసీపీ మండిపడుతోంది. దీనిపై స్పందిస్తూ ఇవాళ వైఎస్ జగన్ సంచలన ట్వీట్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం సమర్థత,పారదర్శకత, అవినీతి రహిత పరిపాలన, న్యాయం–ఆధారిత విధానం, విప్లవాత్మక సంక్షేమ కార్యక్రమాలకు పేరు పొందిందని, కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం మోసపూరితంగా ఉందని జగన్ ఆరోపించారు. ఇది అపఖ్యాతి పాలైన రెడ్ బుక్ పాలనతో నడిచే అస్తవ్యస్తమైన, నిరంకుశ పాలనగా కనిపిస్తుందన్నారు. తన గొప్ప సంక్షేమ వాగ్దానాలను నెరవేర్చడంలో అసమర్థుడు, ప్రజలను మోసగించిన బాబు, తన వైఫల్యాలను దాచడానికి ప్రయత్నిస్తూ గందరగోళాన్ని సృష్టించడం ద్వారా ప్రజల దృష్టి మరల్చడానికి ఎంచుకున్నారంటూ విమర్శించారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ఎప్పుడూ చేయని వ్యాఖ్యలకు తప్పుగా ఇరికించి అరెస్టు చేయడం వాస్తవానికి చట్ట అమలు కాదని, ఇది పూర్తిగా రాజకీయ ప్రతీకారమని జగన్ తెలిపారు. ఆయన కేవలం చర్చను నియంత్రించారని, దానికి బాధ్యులుగా చేయడం ఎంత అన్యాయం, అసంబద్ధమని ప్రశ్నించారు. బాబు ప్రభుత్వం కథనాన్ని వక్రీకరించిందని, మహిళల గౌరవాన్ని కాపాడటం అనే ముసుగులో సాక్షి మీడియా కార్యాలయాలపై హింసాత్మక, రాష్ట్రవ్యాప్త దాడులను నిర్వహిస్తోందని ఆరోపించారు. ఇలా మహిళల గౌరవం కాపాడతామని చెబుతున్న వారి ఈ వీడియోలు వారి నిజమైన వైఖరిని స్పష్టంగా ప్రతిబింబిస్తాయని జగన్ తెలిపారు. ఈ ట్వీట్ కు చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణ గతంలో మాట్లాడిన మాటల వీడియోల్ని జత చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా రాష్ట్రంలో ఒక సంవత్సరంలో 188 అత్యాచారాలు, 15 అత్యాచార హత్యలు జరిగాయన్నారు. ఇటీవలే, అనంతపురం జిల్లాకు చెందిన ఇంటర్మీడియట్ గిరిజన విద్యార్థినిని హత్య చేసి మృతదేహాన్ని అడవిలో పారేసిన దారుణమైన దాడికి సంబంధించిన ఆనవాళ్లు కనిపించాయన్నారు.ఎడ్గురాళ్లపల్లిలో, 9వ తరగతి చదువుతున్న దళిత బాలికను టీడీపీకి చెందిన 14 మంది వ్యక్తులు ఆరు నెలల పాటు సామూహిక అత్యాచారం చేశారని, ఆమె గర్భవతి అయిందని జగన్ ఆరోపించారు. బాధితురాలి కుటుంబం రాజకీయ ఒత్తిడి , పోలీసుల నిష్క్రియాపరత్వానికి సంబంధించిన తీవ్రమైన ఆరోపణల మధ్య అదృశ్యమైందన్నారు. వారు హామీ ఇచ్చిన భద్రత ఇదేనా అని ప్రశ్నించారు. వారు కాపాడిన గౌరవం ఇదేనా? స్పష్టంగా, వారి చర్యలు, మహిళల పట్ల వైఖరి రెండూ అవమానకరమైనవి , గౌరవం ముసుగులో వారు పగ పెంచుకునే కేసులు నమోదు చేయడం అసహ్యకరమైనదని జగన్ విమర్శించారు.

# కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్

అమరావతి (ప్రశ్న న్యూస్) అమరావతి రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని అరెస్టయిన కేసులో ఓ ఛానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ మేరకు గుంటూరు జిల్లా మంగళగిరి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. సోమవారం రోజు కొమ్మినేని శ్రీనివాసరావును హైదరాబాద్‌లో ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఆయనను మంగళవారం గుంటూరు జిల్లా మంగళగిరిలోని కోర్టు ముందు హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. కోర్టు ఉత్తర్వుల అనంతరం కొమ్మినేని శ్రీనివాసరావును తదుపరి చర్యల నిమిత్తం గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.

జూన్ 9న హైదరాబాద్‌లోని జర్నలిస్టు కాలనీలోని తన నివాసంలో ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో కొమ్మినేని తో పాటు మరో జర్నలిస్టు వాడపల్లి కృష్ణంరాజు కూడా నిందితుడిగా ఉన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో రాజధాని రైతులు, మహిళల ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. సాక్షి టీవీలో కొమ్మినేని నిర్వహించిన చర్చా కార్యక్రమంలో కృష్ణంరాజు అమరావతి మహిళలను “వేశ్యల రాజధాని”గా అభివర్ణిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారని, కొమ్మినేని ఆ వ్యాఖ్యలను సమర్థించినట్లు ఆరోపణలు వచ్చాయి.ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. దీంతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, ఐటీ చట్టం కింద నాన్–బెయిలబుల్ సెక్షన్లలో కొమ్మినేని శ్రీనివాసరావు , కృష్ణంరాజు, సాక్షి యాజమాన్యం పై కేసులు నమోదయ్యాయి. సోమవారం ఉదయం అరెస్టు చేసిన పోలీసులు కొమ్మినేనిని హైదరాబాద్ నుంచి విజయవాడకు, ఆ తర్వాత గుంటూరు రూరల్ నల్లపాడు పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ రోజు ఉదయం ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత మంగళగిరి కోర్టులో ఆయనను హాజరుపరిచారు. దీంతో కోర్టు కొమ్మినేని శ్రీనివాస్ రావుకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆయనను గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.

### అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టి బోల్తా పడిన

## కారు ఎంపీడీవో కి తీవ్ర గాయాలు

**కరీంనగర్** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండనపల్లె స్టేజి సమీపంలో అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టి బోల్తా పడిన ఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది నిర్మల్ నుండి విధుల్లో హాజరయ్యేందుకు భూపాలపల్లి కి వెళ్తున్న ఎంపీడీవో సుభాష్ చంద్రబోస్ కొండన్నపల్లె స్టేజి సమీపం లో అదుపుతప్పి చెట్టు ను డి కొట్టి కారు బోల్తా పడింది అందులో ఉన్న ఎంపీడీవో కి కుడి చేయి కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి స్థానికుల సహాయంతో కారు నుండి బయటకు తీసి చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు నిద్రమత్తులో ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఇంకా ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## యోగాతో వ్యాధులు దూరం

**శ్రీకాకుళం** యోగాసనాలతో వ్యాధులు దూరమవుతాయని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 4 చారిత్రాత్మక ప్రదేశాలులో జరుప తలపెట్టిన యోగా కార్యక్రమాలలో ఒకటవది డచ్ బంగ్లా వద్ద మే 27న జరుగగా, రెండవది శాలిహుండం బౌద్ధ క్షేత్రం వద్ద జూన్ 7న, మూడవది కళింగపట్నం బీచ్ వద్ద ఏర్పాటు చేసిన యోగాంధ్రను ఈరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... యోగాసనాలను దిన చర్యలో ఒక భాగం చేసుకోవాలన్నారు. యోగా వలన మనసు ప్రశాంతంగా, నెమ్మదిగా ఉంటుందన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.

నిరంతరం ఆరోగ్యంగా ఉండేందుకు యోగా దోహదం చేస్తుందన్నారు. అందరూ యోగాంధ్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా నుండి 21 జరుగబోవు ప్రపంచ యోగా దినోత్సవానికి జిల్లా నుండి 80 వేల మందితో విశాఖపట్నంలో పాల్గొంటున్నామని, ప్రధాన మంత్రి పాల్గోనున్న కార్యక్రమంలో పాల్గొంటామన్నారు. ఈ నెల 14వ తేదీన 2 వేల మందితో ఆర్ట్స్ కళాశాల మైదానం లో యోగాంధ్రా జరుగుతుందని అన్నారు.

### దూమారం లేపుతున్న ఎమ్మెల్యే ముడుపుల వీడియో

**నల్గోండ** ప్రజాసేవ చేయడానికి ఎన్నికైన ఓ ఎమ్మెల్యే.. ముడుపుల వసూళ్ల కోసం సొంటింట్లోనే వైన్స్ సిండికేట్ దుకాణాల దారులతో సమావేశం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. "కోట్ల రూపాయలు పెట్టి ఎన్నికల్లో గెలిచాం.. ఆ ఖర్చులన్నీ ఎక్కడినుంచి వస్తాయి..? ఎవరేం చేసినా నాకు రావాల్సిన డబ్బులు రావాల్సిందే. వైన్స్ సిండికేట్ నుంచి ముడుపులకు సదరు ఎమ్మెల్యే డిమాండ్ చేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఆ సిండికేట్లలో ఒకరు వీడియో అంతా రికార్డు చేశారు. దాంట్లో సదరు ఎమ్మెల్యే ముఖం కనిపించినప్పటికీ.. ఆయన మాటలు స్పష్టంగా వినిపించాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. "ఈరోజు, రేపు ఎవరి సొక్కనీ, సుద్ద పూస.. తనకు మర్యాద ఇవ్వకుంటే ఎదుటి వారికి బే అవుతుందని ఏకంగా వార్నింగ్ ఇచ్చాడు సదరు ఎమ్మెల్యే. ఎదుటివాడు నాకు ఫోన్ చేసి మాట్లాడే దమ్ము ఉండాలి కదా అంటూ చెప్పుకొచ్చాడు. కోట్ల రూపాయలు పెట్టి గెలిచాం. బండి డీజిల్ ఖర్చులకే లక్షల రూపాయలు అవుతుంది.. అని వైన్స్ షాప్ సిండికేట్ వ్యాపారస్తులతో స్పష్టం చేశారు సదరు ఎమ్మెల్యే.వైన్స్ సిండికేట్లతో బేరసారాలకు దిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే వీడియో గుట్టు రట్టు చేసి.. సోషల్ మీడియాలో తెగ వైరల్ చేస్తుంది ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ..

## పేటపన్నేగండ్ల విఆర్వో సస్పెండ్

**పల్నాడు** కారంపూడి మండలం పేటసన్నే గండ్ల విఆర్వో వెంకటేశ్వర్లు పై సస్పెండ్ వేటు పడింది. ప్రభుత్వ భూములు తన కుటుంబ సభ్యుల పేరు మీద ఎక్కించుకున్నారని విఆర్వో పై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో వెంకటేశ్వర్లుని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు.

### విదేశాల్లో నమోదైన రోడ్డు ప్రమాదం

### కేసు లేకుండా చేస్తానని 14 లక్షలకు టోకరా

**పల్నాడు** గత ఏడాది జూన్ నెలలో ఫిలిప్పీన్స్ లో దుర్గికి చెందిన ప్రమీల కుమారుడు నవీన్ పై రోడ్డు ప్రమాదం కేసు నమోదయింది. కొడుకు నవీన్ కేసుని రాజీ చేస్తానంటూ తల్లి ప్రమీలకి గురజాలకి చెందిన వ్యక్తి పరిచయమయ్యాడు. నవీన్ ని కేసు నుండి బయటపడేయాలంటే మొత్తం 46 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పాడు. మొదటి విడతగా 14 లక్షలు తీసుకుని పరారైయాడు. దాంతో తల్లి ప్రమీల తనకు న్యాయం చేయాలని ఆడిషినల్ ఎస్పి సంతోష్ కి ఫిర్యాదు చేసింది.

## బోనాల ఉత్సవాలపై సమీక్షా సమావేశం

**హైదరాబాద్** హైదరాబాద్ లో ఆషాడం లో జరిగే బోనాల ఉత్సవాలపై అధికారుల సమీక్ష జరిగింది. తెలంగాణ ప్రభుత్వం, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆషాఢ జాతర బోనాల ఉత్సవాలు 2025 జరగనున్నాయి. ఈ అధికారుల సమన్వయ సమావేశానికి హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, డిజిపి జితెందర్, సిపిసివి ఆనంద్, మంత్రి కొండా సురేఖ, , ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, ఎండోన్మెంట్, మూడు కమిషనరెట్ల సీపీ లు, డీసీపీ లు, పోలీస్ , ఎండోన్మెంట్ అన్ని విభాగాల అధికారులు హజరయ్యారు. ఈ ఈ నెల 26 నుంచి నెల రోజుల పాటు బోనాల ఉత్సవాలు జరగనున్నాయి. గోల్కొండ బోనాలు ప్రారంభం మొదటి పూజ జూన్ 26, జూలై ఒకటో తేదీ బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం, సికింద్రాబాద్ బోనాలు... (లష్కర్ బోనాలు) జూలై 13 వ తేదీ బోనాలు, జూలై 14 వ తేదీ రంగంవుంటాయి. ఌ ఓల్డ్ సిటీ లాల్ దర్వాజ్ బోనాలు జూలై 20 వ తేదీ బోనాలు, జూలై 21 రంగం జరుగుతాయి. బోనాల ఉత్సవాలకు 20 కోట్ల రూపాయలతో ఏర్పాట్లు చేస్తున్నారు.

# బాలయ్య జన్మదినం

### - తిరుమలలో కొబ్బరికాయలు కొట్టిన అభిమాని

**తిరుమల** మంగళవారం నందమూరి బాలకృష్ణ 67వ పుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీవారి అఖిలాండం వద్ద తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ పెద్ద ఎత్తున కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

### తిరుపతిలో శ్రీ ఆదివారాహి దేవాలయం కూల్చివేత

**తిరుపతి :** తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు లో స్వర్ణముఖి నదీ పరివాహక ప్రాంతం పక్కన వెలసి ఉన్న శ్రీఆదివారాహి అమ్మవారి ఆలయాన్ని దుండగులు ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేసారు. మంగళవారం ఉదయం 40 మంది పైచిలుకు దుండగులు ఆలయం వద్ద చేరుకొని ఆలయాన్ని ధ్వంసం చేశారు.

అక్కడే ఉన్న మహిళలపై దాడి చేసి గాయపరిచారు. ఈ దృశ్యాలని అక్కడి సీసీ కెమెరాలలో రికార్డు అయ్యాయి. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయను కోతవేటు దూరంలో ఉన్న శ్రీ ఆది వారాహి అమ్మవారి ఆలయాన్ని ధ్వంసం చేయడంపై వెంటనే పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని మహా రుద్ర వారాహి స్వామి భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## తెల్లావారకముందే మందు షాపులు తెరిచారు

**అన్నమయ్య** అన్నమయ్య జిల్లా రాజంపేట లో తెల్లవారుజాము నుంచే విచ్చల విడిగా మద్యం విక్రయాలు జోరుగా జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రతిరోజూ తెల్లవారుజామున టీ దుకాణాలతో పాటు అమ్మకాలు మొదలవుతున్నాయి. కొత్తబస్టాండ్ సమీపంలోని రఘు వైన్స్ లో మంగళ వారం తెల్లవారుజామున మద్యం షాప్ మూసి ఉన్నప్పటికి,పక్కనే ఉన్న పర్మిట్ రూముల్లో గోతాల్లో పెట్టి మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా నిర్వహిస్తు న్నారు. మద్యపాన ప్రియులు అక్కడే కొని అక్కడే కూర్చొని తాగుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలపై విమర్శలు వస్తున్నా ఎక్సైజ్ శాఖ పట్టించుకోక పోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

## బూరుగుపల్లి లో పాఠశాల ఉపాధ్యాయుల బడిబాట విస్తృత ప్రచారం



బోయినిపల్లి ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో మంగళవారం "బడి బాట" కార్యక్రమం కింద విస్తృతప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. బూరుగుపల్లి ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులు గ్రామంలోని వీధి వీధి తిరుగుతూ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేరాలనే ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా వారు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వివరించారు. ఉన్నత విద్యార్హతలు కలిగిన, శిక్షణ పొందిన నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా ఆధునిక బోధన వంటి అవకాశాలను వివరించారు. అలాగే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన జరుగుతుందని, తక్కువ ఖర్చుతోనే మంచి భవిష్యత్తు రూపొందించుకోవచ్చని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు శ్రీకాంత్, అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, పుష్పలత, విఓఏ మంజుల, గ్రామ యువ నాయకులు కొలుపుల ప్రవీణ్, పెంచాల మహేష్, పెరుక మహేష్, గడ్డం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల వినియోగమునకు వ్యతిరేకంగా మత్తు బారిన పడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నా యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత స్థాపన కోసం తన వంతు కృషి చేస్తున్న సూర్యపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ జాతరలు ఉత్సవాలు వారాంత సంతలలో ప్రత్యేక ఉన్న ప్రాంతాలలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మద్యపానం ధూమపానం ఆరోగ్యానికి హానికరం నో డ్రగ్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ చేతిలో మైక్ పట్టుకొని ఫ్లెక్సీతో విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహిస్తున్నారు.

### మైలవరం తహసిల్దార్ కార్యాలయాన్ని

## ముట్టడించిన బాధితులు



**మైలవరం** చంద్రాల గ్రామంలో 2017 -18 సంవత్సరంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం అందలేదని స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు బాధితులు.రోడ్డు నిర్మాణం జరిగి 8 సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన మాకు న్యాయం జరగడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమకు న్యాయం చేయాలని అనేకమార్లు రోడ్డెక్కిన వినతి పత్రాలు మీద వినతి పత్రాలు సమర్పించిన... ప్రయోజనం మాత్రం శూన్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నష్టపరిహారం వెంటనే ప్రభుత్వం ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కలుగజేసుకొని ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని బాధితుల డిమాండ్ చేస్తున్నారు.బాధితులకు మద్దతుగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చాట్ల సుధాకర్.. పగడాల ఆంజనేయులు (సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు) మరియు పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో సినీ, రాజకీయ ప్రముఖులు

**తిరుమల** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సినీ, రాజకీయ ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో ఏపీ రెవిన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్, ప్రముఖ సినీ నిర్మాత సూర్యదేవర నాగవంశీలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితుల వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల మీడియాతో నాగవంశీ మాట్లాడుతూ? శ్రీవారి దర్శనం అద్భుతంగా జరిగిందని అన్నారు. సోమవారం కొత్త సినిమా ప్రాజెక్ట్ లు ప్రారంభం అయ్యాయని అన్నారు. జూలై లో విజయ్ దేవరకొండతో నిర్మించిన కింగ్ డం సినిమా విడుదల కానుందని? ప్రేక్షకులు కింగ్ డం సినిమాను ఆదరించేల శ్రీవారు ఆశీస్సులు ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

# శ్రీవారి సేవలో రాజకీయ ప్రముఖులు

**తిరుమల** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని రాజకీయ ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్, ఏపీ లేజిస్టేటివ్ అసెంబ్లీ కమిటీ చైర్మన్ కూన రవికుమార్, తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, తెలంగాణ ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితుల వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వైకాపా మహిళల నిరసన

**తిరుపతి** రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై వైకాపా మహిళా విభాగం నిరసన తెలియచేసింది. మంగళవారం నాడు తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం వద్ద ఉన్న అంబేద్కర్ కూడలి వద్ద నిరసనకు దిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా. మహిళలపై అత్యాచారాలు అఘాయిత్యాలు హత్యలను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ మహిళలు తమ నిరసనను అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి తమ గోడును తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ రోజున మాట్లాడుతూ మహిళలను అన్ని విధాల ఆదుకుంటానని చెప్పి ప్రస్తుతం పట్టించుకో పోవటము ఎంతవరకు సమంజసనీ అంటూ ప్రశ్నించారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందా అంటూ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి మహిళలకు తగు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి పార్టీ మహిళా నాయకులు మరియు కార్యకర్తలు సామాన్య మహిళలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర సంస్కరణలకు టాస్క్‌ఫోర్స్

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అగ్రగామిగా నిలపడంతో పాటు, ఆర్థిక ప్రగతిని వేగవంతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు ఛైర్మన్‌గా, ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ కో-ఛైర్మన్‌గా ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. సభ్యులుగా సీఐఐ డీజీ చంద్రజీత్ బెనర్జీ, అపోలో ఆసుపత్రి వైస్ ఛైర్‌పర్సన్ ప్రీతారెడ్డి, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్ల, ప్రొఫెసర్ రాజ్‌రెడ్డి, సతీశ్ రెడ్డి, జీఎం రావు, ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రమణ్యన్, టీవీఎస్ మోటార్ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్, సీఎస్ విజయానంద్ ఉండనున్నారు. 'స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఆర్థికాభివృద్ధి టాస్క్‌ఫోర్స్'గా నామకరణం చేసిన ఈ బృందం.. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యూహరచన చేయనుంది.ఈ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు సంబంధించి సీఎం చంద్రబాబు గతేడాది ఆగస్టులో టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో భేటీ అనంతరం ప్రకటన చేశారు. 2027 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నది తమ ప్రభుత్వ దార్శనికత అని ఆయన అప్పుడు స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా 2024 నవంబరులో ఈ టాస్క్‌ఫోర్స్ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమిక లక్ష్యాలు, దృష్టి సారించాల్సిన కీలక రంగాలపై చర్చించారు. ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రముఖులు, వివిధ రంగాల నిపుణులతో కూడిన ఈ టాస్క్‌ఫోర్స్.. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి, ఆర్థిక ప్రగతిని పరుగులు పెట్టించడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తుంది. మౌలిక సదుపాయాల కల్పన, నవ పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)కు చేయూత, తయారీ రంగం అభివృద్ధి వంటి కీలక అంశాలపై ఈ టాస్క్‌ఫోర్స్ ప్రధానంగా దృష్టి సారిస్తుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అలాగే విశాఖలో టీసీఎస్ అభివృద్ధి కేంద్రాన్ని నెలకొల్పడానికి, ఎయిర్ ఇండియా, విస్తారా విమానయాన సంస్థల ద్వారా రాష్ట్రంలో విమాన సేవలను మెరుగుపరచడానికి టాటా గ్రూపుతో భాగస్వామ్యం కుదుర్చుకునే అంశాలను కూడా ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తోంది.

### స్వర్ణాంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి టాస్క్‌ఫోర్స్ కమిటీ

- ఎన్. చంద్రబాబు నాయుడు (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి)- చైర్మన్
- చంద్రశేఖరన్(టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్) - కో చైర్మన్
- చంద్రజిత్ బనెర్జీ(డైరెక్టర్ జనరల్, సీఐఐ) -మెంబర్
- డా.ప్రీతా రెడ్డి(ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌పర్సన్, అపోలో హాస్పటల్స్)-మెంబర్
- డా.సుచిత్రా ఎల్లా(కో ఫౌండర్ అండ్ ఎండీ భారత్ బయోటెక్)- మెంబర్,
- ప్రొ. రాజ్ రెడ్డి(మోజా బిన్ట్ నాజిర్ వర్సిటీ ప్రొఫెసర్)-మెంబర్
- డా.సతీశ్ రెడ్డి( డా.రెడ్డీస్ లాబరేటరీస్ చైర్మన్)- మెంబర్
- జీఎం రావు(జీఎంఆర్ గ్రూప్ చైర్మన్)- మెంబర్
- ఎస్.ఎన్ సుబ్రహ్మణ్యన్(లార్సెన్ అండ్ టర్బో చైర్మన్ అండ్ ఎండీ)- మెంబర్
- వేణు శ్రీనివాసన్(చైర్మన్ ఎమిరేట్స్) టీవీఎస్ మోటార్ కంపెనీ- మెంబర్
- కే విజయానంద్( ఏపీ చీఫ్ సెక్రటరీ)-మెంబర్

## ఢిల్లీకెక్కిన తెలంగాణ రాజకీయం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు రావడంతో ఆయన తన సతీమణి ఉత్తమ్ పద్మావతితో కలిసి హస్తినకు వెళ్లారు. ఆ వెంటనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కూడా ఢిల్లీ అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. కేబినెట్ సబ్ కమిటీ భేటీలో ఉండగానే భట్టికి ఫోన్ రాగా ఆయన కూడా ఢిల్లీకి వెళ్లారు. దీంతో అసలు ఢిల్లీలో ఏం జరుగుతోంది, మంత్రులకు శాఖల కేటాయింపు ఎలా జరగనుంది వీటితోపాటు తెలంగాణకు సంబంధించి ఇంకా ఏమేం విషయాలపై చర్చిస్తున్నారు అనేది కాంగ్రెస్ శ్రేణుల్లోనే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తోంది.తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు అంశం తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఈ విషయంలో హైకమాండ్‌తో చర్చలు జరిపేందుకు రెండు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజులుగా ఢిల్లీలోనే మకాం వేశారు. ఈ నేపథ్యంలో అనూహ్యంగా సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు రావడంతో ఆయన హుటాహుటిన బయల్దేరి వెళ్లారు. అయితే మరో సీనియర్ నేత, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కూడా అధిష్ఠానం నుంచి పిలుపు అందింది. భట్టి మంత్రుల సమావేశంలో ఉండగా ఫోన్ రాగా శాఖల మార్పుపై ఆరా తీసినట్టు తెలుస్తోంది. ఇటీవల తెలంగాణ మంత్రివర్గంలోకి మరో ముగ్గురు ఎమ్మెల్యేలకు చోటు కల్పించారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్‌లు ఆదివారం మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే వీరికి ఇంకా శాఖల కేటాయింపు మాత్రం జరగలేదు. ఈ నేపథ్యంలోనే కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం తర్వాత ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి అక్కడే 2 రోజులుగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు, టీపీసీసీ కార్యవర్గ కూర్పు, రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణ వంటి కీలక అంశాలను చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కీలక మంత్రులుగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్కలకు ఏఐసీసీ పెద్దల నుంచి పిలుపు వచ్చినట్లు కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. సీఎం ఢిల్లీలో ఉండగానే ఇద్దరు మంత్రులకు పిలుపు రావడంతో కొత్త మంత్రులకు శాఖలను కేటాయింపు అంశంపైనే చర్చిస్తారా లేక ప్రస్తుతం ఉన్న మంత్రులకు ఉన్న శాఖలను మార్చుతారా అనే చర్చ జరుగుతోంది. ఇవి కాకుంటే పార్టీ పరంగా ఏవైనా కీలక నిర్ణయాలు తీసుకోనున్నారా అనే ఊహాగానాలు కూడా జోరుగా సాగుతున్నాయి. దీంతో అటు కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా తెలంగాణ ప్రభుత్వంలో కూడా కీలక పరిణామాలు చోటు చేసుకోనున్నాయనే వార్తలు వస్తున్నాయి.

### సంకరజాతి' అంటూ సజ్జల చేసిన

## వ్యాఖ్యలపై షర్మిల ఫైర్

### - సజ్జల ఒక మూరు?డిలా మాట్లాడారని తీవ్ర విమర్శ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతి మహిళల విషయంలో 'సంకరజాతి' అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలను ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. సజ్జల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడుతూ, మహిళలను కించపరిచేలా సజ్జల మాట్లాడటం ఆయన మూర?త్వానికి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు. వైసీపీ పదే పదే తప్పులు చేస్తోందని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా షర్మిల తనపై జరిగిన సోషల్ మీడియా దాడిని కూడా ప్రస్తావించారు. "సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా తీవ్రమైన దుష్ప్రచారం చేశారు. నేను వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తెనని, ఒక మహిళనని కూడా చూడకుండా నన్ను కించపరిచారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ అందరినీ తన అక్కాచెల్లెళ్లుగా సంబోధిస్తారని, కానీ ఆయన సొంత చెల్లికే కనీస మర్యాద దక్కడం లేదని విమర్శించారు. అలాంటప్పుడు రాష్ట్రంలోని ఇతర మహిళలను ఆయన ఎలా గౌరవిస్తారని షర్మిల ప్రశ్నించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలోని కొందరు నేతల తీరుపై కూడా షర్మిల తన అసహనాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని ఒక మహాసముద్రంతో పోల్చిన ఆమె, అందులో మంచి వ్యక్తులతో పాటు కొంత చెత్త కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. "పార్టీ అభివృద్ధి పథంలో పయనిస్తుంటే, కొందరు దాన్ని కిందికి లాగే ప్రయత్నం చేస్తున్నారు. వారే పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడుతున్నారు" అని అన్నారు. పార్టీలో క్రమశిక్షణా కమిటీ ఉందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సొంత పార్టీపైనే దుష్ప్రచారం చేసే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని షర్మిల స్పష్టం చేశారు.

# ఆరోగ్య చింతలన్నీ తీర్చే చింతాకు..



వేసవిలో చింత కాయలు కోసి జేబులో నింపుకుని తినడం.. ఆనక పళ్లు పులిసి భోజనం చేయలేక ఇబ్బంది పడటం దాదాపు ప్రతి ఒక్కరికీ బాల్యంలో అనుభవమే. అయితే చింతకాయలేకాదు. చింతాకు మీరెప్పుడైనా తిన్నారా? ముఖ్యంగా చింతాకు పలు రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తుందట. మనలో చాలా మందికి చిన్న తనంలోని మధుర స్మృతుల్లో చింతకాయలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. వేసవిలో చింత కాయలు కోసి జేబులో నింపుకుని తినడం.. ఆనక పళ్లు పులిసి భోజనం చేయలేక ఇబ్బంది పడటం దాదాపు ప్రతి ఒక్కరికీ అనుభవమే. అయితే చింతకాయలేకాదు. చింతాకు మీరెప్పుడైనా తిన్నారా? ముఖ్యంగా చింతాకు పలు రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తుందట. ముఖ్యంగా మలేరియా, డయాబెటిస్, రక్తహీనత వంటి పలు ఆరోగ్య సమస్యలను నివారించే శక్తి వీటికి ఉంటుంది. ఇక వచ్చేది వర్షాకాలం కాబట్టి, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మందులకు బదులు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సురక్షితంగా ఉండొచ్చు. చింతాకు వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య చింతలన్నీ తీరుస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. చింత ఆకుల రసం మలేరియాకు కారణమయ్యే ప్లాస్మోడియం ఫాల్సిపరం అనే సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి, ఈ ఆకుల రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మలేరియా రాకుండా నిరోధించవచ్చు. మధుమేహం ఉన్నవారు తమ ఆహారంలో చింతాకులను చేర్చుకోవడం ద్వారా శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు. ఇందులో ఉండే సహజ పదార్థాలు ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. చింతాకులు శరీరానికి ఉత్తేజాన్నిచ్చే లక్షణాలను కలిగి ఉంటాయి. అవి రక్తహీనత, అలసట వల్ల కలిగే వ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అంతేకాకుండా ఈ ఆకుల నుంచి తయారుచేసిన కషాయం లేదా రసం తాగడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. చింతాకులలో విటమిన్ సి (ఆస్కార్బిక్ ఆమ్లం) పుష్కలంగా ఉంటుంది. ఇది స్కర్వీ అనే వ్యాధిని నివారిస్తుంది. శరీరంలో విటమిన్ సి లోపం వల్ల కలిగే మలినాలు, ఇన్ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. గాయాలు లేదా చర్మ ఇన్ఫెక్షన్లపై చింతపండు ఆకుల రసాన్ని పూయడం వల్ల అవి వేగంగా నయం అవుతాయి. ఇందులో ఉండే క్రిమినాశక లక్షణాలు చర్మంపై రక్షణ కవచంగా పనిచేస్తాయి. చింతపండు రసం తీసుకోవడం వల్ల పాలిచ్చే తల్లులలో పాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది పాల నాణ్యతను కూడా మెరుగుపరుస్తుంది. ఇది శిశువు ఆరోగ్యకరమైన పెరుగుదలకు కూడా సహాయపడుతుంది. చింతపండు ఆకులు పీరియడ్స్ సమయంలో నొప్పి, అసౌకర్యం నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఈ ఆకులను ఆహారంలో తీసుకోవడం వల్ల గర్భాశయ నొప్పి కూడా తగ్గుతుంది. దీనితో పాటు చింతపండు ఆకులు మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఈ ఆకులు మూత్ర నాళాన్ని శుభ్రంగా ఉంచడంలో, మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడకుండా నిరోధించడంలో సహాయపడతాయి. చింతపండు ఆకులు శరీరంలో వాయువు, పిత్తం, కఫం సమతుల్యతను కాపాడటానికి సహాయపడతాయి.

# ఊపిరితిత్తులలో కఫం క్లీన్ అవ్వాలా..

## ఈ ఇంటి చిట్కాలు పనిచేస్తాయి!



మారుతున్న వాతావరణం, అనారోగ్యం.. ముఖ్యంగా జలుబు, దగ్గు, గొంతులో కఫం, శ్లేష్మం వంటి సమస్యలతో చాలామంది ఇబ్బంది పడుతుంటారు. ఊపిరితిత్తుల్లో పేరుకుపోయిన కఫం శ్వాస తీసుకోవడాన్ని కష్టతరం చేస్తుంది. దీనికి తక్షణ ఉపశమనం పొందడానికి మందులతో పాటు కొన్ని అద్భుతమైన సహజ సిద్ధమైన ఇంటి చిట్కాలున్నాయి. మారుతున్న వాతావరణం మన ఆరోగ్యంపై నేరుగా ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ఈ రోజుల్లో వాతావరణం తరచుగా వేడిగా, కొన్నిసార్లు అకస్మాత్తుగా వర్షాలు పడటంతో రోగనిరోధక శక్తి బలహీనపడి, త్వరగా అనారోగ్యానికి గురవుతున్నాం. ఉష్ణోగ్రతలో ఆకస్మిక మార్పులు శ్వాసకోశ వ్యవస్థను ప్రభావితం చేసి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని పెంచుతాయి. దీనివల్ల జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లాంటి సమస్యలు వస్తాయి. ఈ సమస్యలను సమర్థవంతంగా తగ్గించుకునేందుకు కొన్ని సహజ పద్ధతులు ఉన్నాయి. అల్లం: ఇది వాయుమార్గాల్లో వాపును తగ్గించి, కఫం పలుచబడటానికి సహాయపడుతుంది. పసుపు: దీనిలోని యాంటీఆక్సిడెంట్ గుణాలు శరీరంలో మంటను తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తేనె: తేనె సహజ కఫహర గుణాలను కలిగి ఉంటుంది. వెల్లుల్లి: ఇది శ్వాసకోశాన్ని శుభ్రం చేసే శక్తిని కలిగి ఉంది. మీ ఆహారంలో వెల్లుల్లిని చేర్చుకోవడం మంచిది. తేనె, నీళ్లతో చికిత్స: గోరువెచ్చని నీటిలో తేనె, చిటికెడు నల్ల మిరియాల పొడి, కొద్దిగా ఏలకుల పొడి కలిపి తాగడం వల్ల శరీరంలో పేరుకుపోయిన కఫం పలుచబడుతుంది. రోజుకు నాలుగు లేదా ఐదు సార్లు దీనిని తీసుకోవడం వల్ల గొంతు సమస్యలు, ఊపిరితిత్తులలో పేరుకుపోయిన కఫం తగ్గుతుంది. ఆవిరి పీల్చడం: ఆవిరి పీల్చడం వల్ల వాయునాళాలు తేమగా మారతాయి. దీంతో కఫం సులభంగా బయటకు వస్తుంది. వేడి నీటిలో కొన్ని చుక్కల యూకలిప్టస్ నూనె కలిపి ఆవిరి పీల్చడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. మూలికా టీ: పుదీనా, సేజ్ లాంటి మూలికలతో తయారుచేసిన టీ కఫం సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. అవి శ్వాసకోశాన్ని శుభ్రం చేస్తాయి. కొవ్వు, చక్కెర, చల్లని ఆహార పదార్థాల తీసుకోవడం తగ్గించండి.

# ఈ రోగం తెలియకుండానే కాటేస్తుంది..



భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫ్యాటీ లివర్ వ్యాధి కేసులు భారీగా పెరుగుతున్నాయి. చాలా సందర్భాలలో, ఫ్యాటీ లివర్ ప్రారంభ లక్షణాలు గుర్తించబడవు.. ఇలాంటి పరిస్థితుల్లో ఈ వ్యాధి తీవ్రమయ్యే అవకాశం పెరుగుతుంది.. కొన్ని సార్లు వైద్య అత్యవసర పరిస్థితి కూడా ఏర్పడవచ్చు. భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫ్యాటీ లివర్ వ్యాధి కేసులు భారీగా పెరుగుతున్నాయి. చాలా సందర్భాలలో, ఫ్యాటీ లివర్ ప్రారంభ లక్షణాలు గుర్తించబడవు.. ఇలాంటి పరిస్థితుల్లో ఈ వ్యాధి తీవ్రమయ్యే అవకాశం పెరుగుతుంది.. కొన్ని సార్లు వైద్య అత్యవసర పరిస్థితి కూడా ఏర్పడవచ్చు.. ఫ్యాటీ లివర్ (కొవ్వు కాలేయం) అంటే కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం.. చాలా మందిలో దీని లక్షణాలను త్వరగా గుర్తించలేము.. కానీ కొన్నిసార్లు కడుపు నొప్పి, నీరసం, అలసట వంటి లక్షణాలు కనిపించవచ్చు. కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం వల్ల కాలేయం వాపుకు.. మచ్చలకు దారితీస్తుంది.. ఇది తీవ్రమైన సందర్భాల్లో కాలేయ వైఫల్యానికి దారితీయవచ్చు. అయితే.. ఫ్యాటీ లివర్ ను రెండు రకాలుగా విభజిస్తారు.. నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్.. ఇది ఆల్కహాల్ తక్కువగా తీసుకోవడం లేదా తాగని వారిలో కనిపిస్తుంది.. ఇది కాలేయంలో కొవ్వు పేరుకుపోవడానికి కారణమవుతుంది. ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్.. ఇది అధికంగా ఆల్కహాల్ తాగేవారిలో కనిపిస్తుంది. ఊబకాయం, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, అధిక ఆల్కహాల్ వినియోగం, కొన్ని రకాల మందులు దీనికి ప్రధాన కారణం.. ఫ్యాటీ లివర్ అనేది ఒక వ్యాధి.. కావున దీని ప్రారంభ లక్షణాలను తెలుసుకోవాలి. మీకు కడుపులో కుడి వైపున నొప్పి ఉండి, అది చాలా కాలం పాటు కొనసాగితే, అది ఫ్యాటీ లివర్ లక్షణం కావచ్చు. దీనిని విస్మరించకూడదంటున్నారు వైద్య నిపుణులు.. ఫ్యాటీ లివర్ యొక్క ప్రారంభ లక్షణాల గురించి మాట్లాడుకుంటే.. మొదట మీకు కడుపులో కుడి ఎగువ భాగంలో నొప్పి అనిపించవచ్చు. ఇది ప్రారంభంలో తేలికగా ఉంటుంది. కాలేయంలో కొవ్వు అధికంగా పేరుకుపోవడం వల్ల వాపు వస్తుంది.. దీనివల్ల కడుపులో కుడి ఎగువ భాగంలో తేలికపాటి లేదా మితమైన నొప్పి వస్తుంది. ఈ నొప్పి నిరంతరం కొనసాగవచ్చు లేదా అప్పుడప్పుడు పెరుగుతుంది. కొన్నిసార్లు సూది గుచ్చినట్లుగా నొప్పి కూడా అనిపించవచ్చు. మీ ఆకలి తగ్గిపోయి, మునుపటితో పోలిస్తే బరువు తక్కువగా ఉంటే.. ఇది ఫ్యాటీ లివర్ లక్షణం కావచ్చు. ఫ్యాటీ లివర్ జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల ఆకలి తగ్గుతుంది. దీనితో పాటు, బరువు తగ్గడం కూడా ఉండవచ్చు.. కానీ ఈ లక్షణం అందరికీ కనిపించదు. కొంతమందిలో ఫ్యాటీ లివర్ లక్షణాలు తీవ్రంగా ఉంటాయి. శరీరంలో బిలిరుబిన్ పెరుగుదల వల్ల చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారుతాయి. ఇది లివర్ హెపటైటిస్ ప్రారంభ లక్షణం కావచ్చు. దీనిని విస్మరించకూడదు. కొవ్వు కాలేయం (ఫ్యాటీ లివర్) కొంతమంది శరీరంలో ద్రవ సమతుల్యతను దెబ్బతీస్తుంది. దీని వలన కాళ్ళలో వాపు వస్తుంది. ఒక వ్యక్తి కాళ్ళలో వాపు ఉండి.. అది సుధీర్ఘకాలంపాటు కొనసాగితే, ఈ సందర్భంలో వైద్యుడిని సంప్రదించాలి.

# ఈ టీ తాగితే పళ్లు పుచ్చిపోవు..!

మన నోటి ఆరోగ్యం అనేది మన శరీర ఆరోగ్యం ఎంత బాగుందో చెప్పే అద్దం లాంటిది. నోరు శుభ్రంగా లేకపోతే పళ్ళ సమస్యలే కాకుండా.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండె జబ్బులు, షుగర్ వచ్చే అవకాశం కూడా పెరుగుతుంది. అందుకే నోటిని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మంచి ఆహారం కూడా తినాలి. కింద చెప్పిన పదార్థాలను రోజూ మీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు బలంగా ఉండటమే కాకుండా చిగుళ్ళను కూడా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. పాలు, పెరుగు, జున్ను వంటి పాల పదార్థాలలో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పళ్ళ పై ఉండే ఎనామెల్ అనే బలమైన పొరను గట్టిగా చేస్తాయి. దాంతో పళ్ళు బలంగా తయారవుతాయి. రోజూ ఒక కప్పు పాలు లేదా పెరుగు తీసుకోవడం ద్వారా పళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. యాపిల్, జామపండు, క్యారెట్ లాంటి పండ్లను నమలడం వల్ల నోటి లోపల ఉండే చెడు బ్యాక్టీరియాను తొలగించవచ్చు. ఇవి కేవలం పళ్ళకు మాత్రమే కాకుండా.. చిగుళ్ళకు కూడా మంచి చేస్తాయి. ఈ పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల చిగుళ్ళ నుండి రక్తం కారడం, చిగుళ్ళలో మలినాలు చేరడం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూర, బచ్చలికూర, కాలే వంటి ఆకుకూరలలో విటమిన్-ా, విటమిన్ జ, కాల్షియం, ఫోలేట్ వంటి పోషకాలు చాలా ఉంటాయి. ఇవి చిగుళ్ళకు అవసరమైన పోషకాలను అందించి ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడతాయి. ఆకుకూరలను రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల నోటి దుర్వాసన కూడా తగ్గుతుంది. గ్రీన్ టీలో కాటెచిన్స్ అనే సహజ రసాయనాలు ఉంటాయి. ఇవి బ్యాక్టీరియాను అడ్డుకుంటాయి, వాపులను తగ్గిస్తాయి. నోటి లోపల ఏర్పడే చిగుళ్ళ వాపు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ప్రతి రోజు ఒకసారి గ్రీన్ టీ తాగడం వల్ల పళ్ళు పుచ్చిపోకుండా కాపాడుకోవచ్చు. బాదం, జీడిపప్పు, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ మాత్రమే కాకుండా.. నువ్వులు, శనగలు వంటి విత్తనాలు కూడా కాల్షియం, ప్రొటీన్లతో నిండి ఉంటాయి. ఇవి పళ్ళ కణాలను బలంగా చేయడంతో పాటు, శక్తిని కూడా ఇస్తాయి. పళ్ళ మీద పేరుకుపోయే మలినాలను శుభ్రం చేయడానికి కూడా సహాయపడతాయి. సాల్మన్, మాకెరెల్ వంటి చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చిగుళ్ళలో ఏర్పడే వాపును తగ్గించే సహజ ఔషధం లాగా పనిచేస్తాయి. పళ్ళ నొప్పులు, ఇన్ఫెక్షన్లను దూరం చేయడంలో ఇవి సహాయపడతాయి.



# ఈ పండ్లను రాత్రిపూట ముట్టుకోకండి..?



ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లు చాలా ముఖ్యమైనవి. కానీ అన్ని పండ్లను ఎప్పుడైనా తినొచ్చు అనుకోవడం తప్పు. ముఖ్యంగా రాత్రివేళల్లో కొన్ని పండ్లు తినడం వల్ల మన ఆరోగ్యానికి మంచిది కాదు. సిట్రస్ పండ్లు.. నారింజ, బత్తాయి, నిమ్మకాయ వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇవి మన శరీరానికి మంచి యాంటీఆక్సిడెంట్ లా పనిచేస్తాయి. కానీ రాత్రి పడుకునే ముందు తింటే ఎసిడిటీ ఎక్కువయ్యే అవకాశం ఉంది. కడుపులో మంటగా అనిపించవచ్చు. అందుకే వీటిని నిద్రపోయే ముందు తినకూడదు. పుచ్చకాయలో నీరు చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది వేసవిలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. కానీ రాత్రి సమయంలో తింటే నిద్రకు ఇబ్బంది కలగవచ్చు. మూత్రం ఎక్కువగా వస్తుంది కాబట్టి నిద్రలో లేవాల్సి వస్తుంది. దీనివల్ల నిద్ర సరిగ్గా పట్టదు. అరటి పండులో కార్బోహైడ్రేట్లు, సహజమైన చక్కెరలు ఎక్కువగా ఉంటాయి. ఇవి శక్తిని ఇస్తాయి. కానీ రాత్రివేళ తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల నిద్ర పట్టకపోవచ్చు. శరీరం ప్రశాంతంగా విశ్రాంతి తీసుకోవాలంటే.. అరటి పండు వంటివి దూరంగా ఉంచడం మంచిది. చెర్రీలలో మెలటోనిన్ ఉండటం వల్ల నిద్రకు సహాయం చేస్తాయని అనుకుంటారు. కానీ వాటిలో ఉండే చక్కెరలు కొన్నిసార్లు అరుగుదలకు సమస్యలు కలిగించవచ్చు. కడుపులో ఇబ్బంది కలగవచ్చు. అందుకే చెర్రీలను రాత్రివేళల్లో తక్కువగా తినడం మంచిది. పైనాపిల్ తినడం వల్ల కడుపు శుభ్రంగా ఉండటం సహజమే. కానీ ఇది కొంతమందిలో గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలకు కారణం కావచ్చు. రాత్రి పడుకునే ముందు తింటే ఇది కడుపులో ఇబ్బందిని కలిగించే అవకాశం ఉంది. అలాంటి సమయంలో దీన్ని తినకపోవడం మంచిది. ద్రాక్ష పండ్లలో సహజంగా షుగర్ ఉంటుంది. ఇవి శరీరానికి కొద్దిగా శక్తిని ఇస్తాయి. అయితే నిద్రకు ముందు వీటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోవచ్చు. దీని వల్ల నిద్ర సరిగ్గా పట్టదు. వేసవిలో అందరూ ఇష్టపడే మామిడి పండ్లలో షుగర్ స్థాయి ఎక్కువగా ఉంటుంది. రాత్రిపూట ఈ పండ్లను ఎక్కువగా తీసుకుంటే శరీరంలో వేడి పెరగడం, షుగర్ స్థాయిలు పెరగడం వంటి సమస్యలు రావచ్చు. ఆరోగ్యంగా జీవించాలంటే సరైన సమయంలో సరైన ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. రాత్రి వేళల్లో తేలికగా.. త్వరగా అరిగే ఆహారాన్నే తీసుకోవడం మంచిది. పైన చెప్పిన పండ్లను ఎక్కువగా లేదా తక్కువగా తినాలన్నా.. రాత్రి పడుకునే ముందు కాకుండా కొంచెం ముందుగానే తినడం మంచిది.

## ఖాళీ కడుపుతో ఈ నీళ్లు తాగండి..



ప్రతి రోజు పొద్దున్నే నిద్ర లేవగానే మన శరీరాన్ని శుభ్రం చేసుకోవడానికి కొన్ని సహజమైన పదార్థాలు తీసుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాంటి వాటిలో ఒకటి కొత్తిమీర. మన వంటగదిలో ఎప్పుడూ ఉండే ఈ కొత్తిమీర ఆకులను నీటిలో మరిగించి తాగితే చాలా ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. కొత్తిమీర ఆకులలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫైబర్ వంటి చాలా ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి మన శరీరానికి అవసరమైన శక్తిని ఇస్తాయి. ప్రతి రోజు ఉదయం కొత్తిమీర నీటిని తాగడం వల్ల మన శరీరంలోని క్లోమ గ్రంధులు సరిగ్గా పనిచేయడం మొదలవుతుంది. కొత్తిమీరను తక్కువ మంటపై నీటిలో మరిగించి.. ఆ నీటిని గోరువెచ్చగా ఉదయం ఖాళీ కడుపుతో తాగితే శరీరంలోని చెడు పదార్థాలను బయటకు పంపడంలో ఇది బాగా సహాయపడుతుంది. దీని వల్ల కిడ్నీలు బాగా పనిచేస్తాయి. విష పదార్థాలు తొందరగా బయటకు వెళ్లే అవకాశాలు పెరుగుతాయి. కొత్తిమీరకు సహజంగా మూత్రాన్ని ఎక్కువ చేసే గుణం ఉంటుంది. శరీరంలో నీరు నిలిచిపోవడం లేదా వాపులు ఉన్నవారికి కొత్తిమీర నీరు చాలా ఉపశమనాన్ని ఇస్తుంది. ముఖ్యంగా కిడ్నీలపై పడే ఒత్తిడిని తగ్గించే శక్తి ఈ ఆకులలో ఉంటుంది. కొంతమందికి కిడ్నీల్లో రాళ్లు వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి సమస్యలను ముందుగానే రాకుండా చూసుకోవాలంటే కొత్తిమీర నీటిని తరచూ తాగడం మంచిదని నిపుణులు అంటున్నారు. దీనిలోని సహజ గుణాలు మూత్రనాళాలను శుభ్రంగా ఉంచడంలో సహాయపడతాయి. ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో కొత్తిమీర నీటిని తాగడం వల్ల శరీరం హైడ్రేట్ అవుతుంది. మూత్రం ద్వారా అనవసరమైన మలినాలు బయటకు వెళ్లిపోతాయి. ఫలితంగా శరీరం శుభ్రంగా ఉండి, మంచి ఆరోగ్యాన్ని ఇస్తుంది. పొద్దున్నే నిద్ర లేవగానే కొత్తిమీరతో చేసిన ఈ గోరువెచ్చని నీటిని తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది పూర్తిగా సహజమైన పద్ధతిలో పనిచేస్తుంది. అయితే ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని తాగడం మొదలుపెట్టే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం చాలా ఉత్తమం.

## ఈతను పాఠ్యాంశాలలో చేర్చాలి అంటూ వినతి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) ఈతను పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరుతూ పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ గాంధీభవన్ లో ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ కాసుల బాలరాజు కు,వక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లాకు వినతిపత్రం అందజేశారు. ఈతను పాఠ్యాంశంలో చేర్చే విధంగా ముఖ్యమంత్రిని ఒప్పించాలని కొల రవీంద్ర ముదిరాజ్ కోరారు. మేడిగడ్డలో ఈత రాక ఆరుగురు యువకులు మృత్యువాత పడ్డారని, ఇలా ప్రతి సంవత్సరం యువకులు మృతి చెందుతున్నారని కోల రవీందర్ ముదిరాజ్ తెలిపారు. దీంతో తప్పనిసరిగా విద్యాశాఖతో పాటు ముఖ్యమంత్రితో చర్చించి ఈతను పాఠ్య అంశంలో చేర్చే విధంగా ప్రయత్నం చేస్తామని ఇండస్ట్రియల్ చైర్మన్ కాసు కాసుల బాలరాజు, వాక్స్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హామీ ఇచ్చారని రవీందర్ ముదిరాజ్ తెలిపారు. ఎంతోమంది విద్యార్థులు ఈతరాగ చనిపోతున్నారని వారు విచారం వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్)అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు తప్పకుండా మంజూరు అవుతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుంద భానుచందర్ అన్నారు.గుండ్ల పోచంపల్లి మున్సిపల్ లో గల అర్హులైన పేద ప్రజలందరికీ తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,అలాగే మున్సిపల్ అధికారులు కలిసి అర్హులైన పేదలను గుర్తించి తప్పకుండా వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వచ్చే ఐదు లక్షల రూపాయలు తప్పకుండా మంజూరు చేసే విధంగా కృషి చేస్తారని ఆయన వివరించారు, కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని పేద కళలను సహకారం చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని తెలిపారు, ప్రతి పేదవాడికి న్యాయం జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని పేర్కొన్నారు.

## పూడూరు లో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పూడూరు లో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. ఆ గ్రామ మాజీ సర్పంచ్ మాజీ ఎ బ్లాక్ అధ్యక్షులు పోచయ్య ఆధ్వర్యంలో 21 ఇళ్లకు ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పోచయ్య మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. పేదల సొంతింటి కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో, మేడ్చల్ వ్యవసాయం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు, మేడ్చల్ ఎఇ సుబాష్, పూడూరు పంచాయతీ కార్యదర్శి మధు, పుడూరు మాజీ వార్డు సభ్యుడు శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుడూరు కోల వెంకటేష్, మాజీ సొసైటీ, చైర్పర్సన్, సత్తిరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## "ప్రైవేట్ పాఠశాలలు వద్దు -ప్రభుత్వ పాఠశాలలే ముద్దు"

- యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు : అమిరిశెట్టి భూమిరెడ్డి
- మల్కాపూర్ లో విస్తృతంగా బడి బాట ప్రచార కార్యక్రమం




బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని మల్కాపూర్ గ్రామంలో మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, యువజన సంఘాల రాజన్న సిరిసిల్ల జిల్లాధ్యక్షులు,మాజీ విద్యా కమిటీ చైర్మన్ అమిరిశెట్టి భూమిరెడ్డి ఆధ్వర్యంలో బడిబాట లో భాగంగా విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించి, తమ పిల్లలను స్థానిక ప్రాథమిక పాఠశాలలోనే చేర్పించాలని కోరారు.ఈ సందర్భంగా భూమిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సరైన విద్యార్హతలు కలిగిన,శిక్షణ పొందిన నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నూతన ఒరవడితో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల్లో విద్యాబోధన సాగుతుందని "ప్రైవేట్ పాఠశాలలు వద్దు-ప్రభుత్వ పాఠశాలలే ముద్దు" అనే నినాదంతో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, తిరుపతి రెడ్డి, అంగన్వాడీ టీచర్ కవిత, పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ వేదికపై భారత్ విజయగాథ

- మండల భాజపా శ్రేణుల ఆధ్వర్యంలో ప్రధాని మోదీ... కేంద్రమంత్రి బండి విజయోత్సవ వేడుకలు
- సాధారణ కార్పోరేటర్ స్థాయి నుండి కేంద్రమంత్రి వరకు బండి ప్రస్థానం అభినందనీయం
- భాజపా బోయినిపల్లి మండలాధ్యక్షులు : ఎడపల్లి పర్శరాములు



బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్) దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ మూడోసారి పదవీ బాధ్యతల స్వీకరణ,కేంద్ర మంత్రిగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రమాణస్వీకారం చేసి విజయవంతంగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం భాజపా బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భాజపా మండల అధ్యక్షులు ఎడపల్లి పర్శరాములు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " 11 ఏళ్ల మోదీ పాలన దేశాన్ని ప్రపంచ అగ్ర శిఖరాన నిలబెట్టింది.సంక్షేమం నుంచి సంరక్షణ వరకూ,గౌరవం నుంచి గ్లోబల్ గుర్తింపు వరకూ దేశ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచారు. మోదీ నాయకత్వంలో వాగ్దానాలు కార్యాచరణగా మారాయి. ఇది అనితర సాధ్యమైన విజయంగా భావించాలి " అని పేర్కొన్నారు.అలాగే " కరీంనగర్ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న బండి సంజయ్ కుమార్ ఒక సాధారణ కార్పొరేటర్ స్థాయి నుంచి నేడు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా, భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడం ప్రతి కార్యకర్తకు గర్వకారణం " అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి,నాయకులు బొంగోని అశోక్ గౌడ్, స్వామి కుమార్, కందారం వెంకటేష్, రాజూరి కిరణ్, భూత్ అధ్యక్షులు మెరుపుల గంగాధర్, గంగాధర్ చారి, సుంకపాక ప్రభు, పాలోజు రాజేంద్ర ప్రసాద్, జనగామ లక్ష్మణ్, ఇల్లందుల బాలయ్య, సారంపల్లి రాజు, ఐలయ్య, హనుమంత రెడ్డి, చంద్రయ్య, నవీన్, తిప్పరవేని శ్రీనివాస్, రెడ్డవేని రాజు, నాయిని నాగరాజు, బుర్ర ప్రదీప్, గడ్డమీది నరేష్, కళ్యాణం అనిల్, రేండ్ల మహేందర్, చిలుముల రమేష్, సావన్ పల్లి మధు, శ్రావణపల్లి అనిల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సును సందర్శించిన ఆర్డీఓ



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్ ) భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి సదస్సులో భాగంగా మేడ్చల్ మున్సిపల్ గిర్మాపూర్ లో మంగళవారం నిర్వహించిన సదస్సును మల్కాజ్గిరి ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు ప్రజల నుండి వస్తున్న భూ సమస్యల ఫిర్యాదుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుకున్న ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరచాలని అధికారులకు సూచించారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొని వచ్చి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజలు భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల ఇన్చార్జ్ తహసిల్దార్ సునీల్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా విద్యకు మద్దతుగా వేములవాడ లో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

- ప్రైవేట్ కళాశాలల ఫీజుల భారం అధికం
- మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుకు డిమాండ్
- బీసీ విద్యార్థి సంఘం నాయకులు : బాలుసాని వంశీకృష్ణ



వేములవాడ, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో నియోజకవర్గ పరిధిలోగల మహిళల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం నాయకులు బాలుసాని వంశీ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతానికి ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు అధిక ఫీజుల భారాన్ని మోస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రైవేట్ కళాశాలలు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడుతున్నాయి. అయితే ప్రభుత్వం నుండి రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీరకపోవడం వల్ల విద్యార్థులపై ఆర్థిక భారం పెరుగుతోంది. ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యార్థులపై ఒత్తిడి పెంచుతూ, ఫీజుల పేరుతో మానసిక వేధింపులకు గురిచేస్తున్నారు," అని వంశీ కృష్ణ పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వెంటనే వేములవాడ పట్టణంలో మహిళా విద్యకు మద్దతుగా మహిళల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "ఇది గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద మహిళా విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలుస్తుంది," అని వంశీ కృష్ణ తెలిపారు.

## విలాసాగర్ అంగన్వాడీ కేంద్రాల్లో "అమ్మ మాట

- అంగన్వాడి బాట" కార్యక్రమం



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, విలాసాగర్ గ్రామంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య, సూపర్వైజర్ శంకరమ్మ ఆదేశాల మేరకు జూన్ 10 నుండి 17 వరకు "బడిబాట" కార్యక్రమంలో భాగంగా "అమ్మ మాట – అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మిడిదొడ్డి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు వజ్రమ్మ, శైలజ,కవిత,లక్ష్మీ,రాజేశ్వరి, ఆయాలు,గ్రామంలోని అనేక మంది తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "ప్రైవేట్ వద్దు – అంగన్వాడే ముద్దు" అనే నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ౩ మూడేళ్ళు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని,వారికి సరైన సంరక్షణ,విద్య,ఆటబొమ్మలతో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించబడతాయని తెలిపారు. అలాగే, బాలింతలు,గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థులకు అంగన్వాడీ కేంద్రాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

## గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



మెట్ పల్లి(ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ మెట్ పల్లి పట్టణం లోని గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా సంగు గంగాధర్ ,ఉపాధ్యక్షులుగా వొల్లడపు లింబాద్రి ,పుప్పాల ఆత్మరాం, కోశాధికారిగా బొడ్ల రాజేందర్,లను సంఘ సభ్యులందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సంగు గంగాధర్ మాట్లాడుతూ ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘం సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు అలాగే సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్ కు సన్మానం





మెట్ పల్లి (ప్రశ్న న్యూస్) ఇటీవల మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన మాసుల ప్రవీణ్ ను గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు సంగు గంగాధర్ , శాలువతో సన్మానించారు కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు

## అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

- బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ : రాజ్ కుమార్
- అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత
- డ్రైవర్లు రిమాండ్ లో...! ఓనర్లు పరారీలో..!!




బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని విలాసాగర్–నర్సింగాపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని బోయినిపల్లి పోలీస్ ఠాణాకు తరలించి,సదరు ట్రాక్టర్ డ్రైవర్ల పై,ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసి ట్రాక్టర్ డ్రైవర్లను రిమాండ్ కు తరలించడం జరిగింని, కాగా ట్రాక్టర్ ఓనర్లు పరారీలో ఉన్నారని,ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ హెచ్చరించారు.



# ఓటీటీలోకి నవీన్ చంద్ర ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'ఎలెవన్'

రొటీన్ సినిమాలకు భిన్నంగా నటిస్తూ.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటులతో నవీన్ చంద్ర ఒకడు. అయితే ఆయన ప్రధాన పాత్రల్లో నటించి ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ఎలెవన్. ఈ చిత్రానికి లోకేశ్ అజిల్స్ దర్శకత్వం వహించగా.. ఎ.ఆర్.ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించారు. రియా హరి, శశాంక్, అభిరామి, దిలీపన్, ఆడుకాలం నరేన్, రవి వర్మ, కిరీటి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. గత నెల 16న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక ఆహాలో ఈ చిత్రం జూన్ 13 నుంచి స్ట్రీమింగ్ కాబోతుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. విశాఖపట్నంలో వరుస హత్యలు సంచలనం సృష్టిస్తాయి. బాధితులను గుర్తించలేని స్థితిలో పోలీసులు తలలు పట్టుకుంటారు. ఈ కేసును డీల్ చేస్తున్న పోలీస్ ఆఫీసర్ శశాంక్‌కు ప్రమాదం జరగడంతో, ఏసీపీ అరవింద్ (నవీన్ చంద్ర) రంగంలోకి దిగుతాడు. అరవింద్ రంగంలోకి దిగిన కూడా హత్యలు ఆగవు. హంతకుడితో పాటు హత్యకు గురైన వారి ఆనవాళ్లు కూడా దొరకవు. సవాలుగా మారిన ఈ కేసులో చివరకు ఓ చిన్న ఆధారం లభిస్తుంది. అయితే ఈ క్లూతో నేరస్థుడిని అరవింద్ ఎలా పట్టుకున్నాడు. నేరస్థుడికి ఎవరు సహాయం చేశారు? అసలు ఆ సైకో ఎందుకు హత్యలు చేస్తున్నాడు? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



## వర్ణించ తరం కానిది నీ ప్రేమ..

అన్యోన్య దాంపత్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు కోలీవుడ్ క్యూట్ కపుల్ నయనతార, విఘ్నేష్. ఈ జంట దంపతులై సోమవారానికి మూడేళ్లు. ఈ సందర్భంగా నయనతార షేర్ చేసిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలతోపాటు తన భర్తకు ఓ అద్భుతమైన ప్రేమలేఖను కూడా రాసేశారు నయనతార. 'ఒకరిపై ఒకరు ఇంతలా ఎలా ప్రేమ చూపుతారనేది ఎప్పటికీ సమాధానం దొరకని ప్రశ్నే అనుకున్నాను.కానీ.. నీ రూపంలో దానికి సమాధానం దొరికింది. వర్ణించడానికి అలవికానిది నీ ప్రేమ. నా మనసు కోరుకునే ప్రేమవు నువ్వు. ఇద్దరిగా మొదలైన మన ప్రయాణం నలుగురిగా మారింది. కోరుకోవడానికి ఇంతకు మించి ఏముంటుంది? స్వచ్ఛమైన ప్రేమను పంచుతున్న నా జీవిత భాగస్వామికి పెళ్లిరోజు శుభాకాంక్షలు.' అని పొయెటిగ్గా విష్ చేశారు నయనతారు. ఈ పోస్ట్ చూసిన వారంతా ఈ జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# చరణ్ సినిమాకే టైం చాలదు

## - ఇక షారుఖ్ కూడానా



దర్శకుడు సుకుమార్ త్వరలో షారుఖ్ ఖాన్ తో ఓ సినిమా చేయబోతున్నాడని, మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణ సంస్థగా వ్యవహరిస్తుందని ముంబై మీడియా రెండు మూడు రోజులుగా తెగ ఊదరగొడుతోంది. ఇప్పట్లో ఇది జరిగే పని కాదనే వాస్తవాన్ని విస్మరించి తెలివిగా పుష్ప డైరెక్టర్ విత్ కింగ్ ఖాన్ అంటూ హెడ్డింగులు పెట్టి తెగ ఊరిస్తోంది. ప్రాక్టికల్ కోణంలో ఆలోచిస్తే ఇందులో నిజానిజాలేంటో బయట పడతాయి. ముందుగా సుకుమార్ చేతిలో రామ్ చరణ్ 17 అనే పెద్ద బాధ్యత ఉంది. ఇంకా స్క్రిప్ట్ ఫైనల్ కాలేదు. తన టీమ్ తో కలిసి తయారు చేసే పనిలో ఉన్నారు. ఎంతలేదన్నా ఇంకో రెండు మూడు నెలలు పట్టేలా ఉంది.ప్రీ ప్రొడక్షన్ కు మరో ఏడెనిమిది నెలలు అవసరం పడొచ్చని అంటున్నారట. అంటే మొత్తంగా సెట్స్ పైకి వెళ్ళడానికి అంతా కలిపి ఏడాది పైనే సమయం పడుతుంది. ఈలోగా పెద్ది ఈజీగా అయిపోతుంది కాబట్టి దాని తర్వాత త్రివిక్రమ్ తో రామ్ చరణ్ ఒక సినిమా చేసేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయానే వార్త నిన్నంతా హాట్ టాపిక్ గా మారింది. సో ఎలా చూసుకున్న సుకుమార్ దృష్టి మొత్తం ఆర్సి 17 మీదే ఉంది. ఒకవేళ షారుఖ్ ఖాన్ ఆసక్తి చూపించినా ఇంకో రెండేళ్ల తర్వాత సాధ్యం కావొచ్చు. ఎందుకంటే అతను కూడా భారీ బడ్జెట్ మూవీ కింగ్ మీద బోలెడు డబ్బు, సమయం పెట్టుబడిగా పెడుతున్నారు. సో షారుఖ్ విత్ సుకుమార్ ప్రస్తుతానికి ఊహాగానం మాత్రమే. ఇది ఎందుకు పుట్టినదంటే మైత్రి ఇటీవలే సన్నీ డియోల్ తో జాట్ రూపంలో మంచి హిట్టు కొట్టింది. దర్శకుడు గోపీచంద్ మలినేని తెలుగు వాసనలు నింపినా నార్త్ ఆడియన్స్ బాగానే రిసీవ్ చేసుకున్నారు.

# మాల్దీవులకి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైన కత్రినా కైఫ్



పర్యాటకులకి మాల్దీవ్స్ ఎంతటి ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నీలి రంగు సముద్రం చూస్తుంటేనే మనసు పులకరించిపోతుంది. అయితే మాల్దీవ్స్ జీవితంలో ఒక్కసారైన చూడాలని చాలా మందికి కల ఉంటుంది. ఆ కలని కొందరు సాకారం చేసుకుంటున్నారు. అయితే ఇప్పుడు మాల్దీవులకి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినా కైఫ్ ఎంపికయింది. మాల్దీవులను ప్రముఖ పర్యాటక గమ్యంగా పరిచయం చేయడంలో భాగంగా కత్రినాని అంబాసిడర్‌గా ఎంపిక చేసినట్టు మాల్దీవుల టూరిజం ప్రమోషన్ సంస్థ అయిన మాల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ తాజాగా ప్రకటించింది.కత్రినా కైఫ్ రాయబారిగా ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ.. మాల్దీవులు అనేవి సహజసిద్ధమైన అందం, ఎంతో ప్రశాంతంగా ఉండే ప్రదేశం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులని పెంచేందుకు, వారికి అత్యుత్తమ అనుభవాలను అందించేందుకు నా వంతు కృషి చేస్తానని కత్రినా స్పష్టం చేశారు. మరోవైపు, మాల్దీవ్స్ రాజకీయంగా కూడా భారత్ సంబంధాలు మెరుగుపరచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తుంది. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముఇజ్జు ఇచ్చిన ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన , భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై నెలలో మాల్దీవులకు వెళ్లే అవకాశముందంటూ నెట్టింట ప్రచారం జరుగుతుంది. ఇదే నిజమైతే ముఇజ్జు అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ మొదటి పర్యటన అవుతుంది. కత్రినా కైఫ్ గ్లోబల్ అంబాసడర్‌గా, మరోవైపు ప్రధాని మోదీ పర్యటన ..ఈ రెండు సంఘటనలూ మాల్దీవులను ఒక ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా బలోపేతం చేయడం ఖాయం అని నెటిజన్స్ అంటున్నారు. కాగా, ఆ మధ్య ప్రధాని మోదీపై మాల్దీవులకు చెందిన ముగ్గురు మంత్రులు మరియం షియూనా, మాల్షా షరీఫ్, మజూమ్ మాజిద్.. చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన తర్వాత భారతీయులంతా మాల్దీవులను బహిష్కరించారు. ఈ క్రమంలో భారతీయులని ఆకర్షించే ప్రయత్నం చేస్తుంది. అందుకే కత్రినాని అంబాసిడర్‌గా ఎంపిక చేసినట్టు తెలుస్తుంది.

## దేవిపై మళ్లీ మరక పడిందే..



టీనేజీలోనే సంగీత దర్శకుడిగా మారి, కొన్నేళ్లలోనే టాలీవుడ్ టాప్ మ్యూజిక్ డైరెక్టర్లలో ఒకడిగా ఎదిగాడు దేవిశ్రీ ప్రసాద్. తనది పాతికేళ్ల సంగీత ప్రస్థానం. గత కొన్నేళ్లలో దేవి సంగీతంలో ఊపు తగ్గిందనే విమర్శలున్నప్పటికీ.. తన వర్క్ ఎథిక్ విషయంలో ఏ అభ్యంతరాలూ ఉండేవి కావు. కానీ ఈ మధ్య మాత్రం దేవి సమయానికి ఔట్ పుట్ ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పుష్ప-2 చిత్రానికి చివరి దశలో వేరే సంగీత దర్శకులతో ఆర్ఆర్ చేయించుకోవడానికి దేవి వర్క్ నచ్చకపోవడంతో పాటు ఆలస్యం కూడా ఓ కారణమనే చర్చ జరిగింది. దీనికి సంబంధించిన వివాదం చాలా రోజుల పాటు నానింది. తర్వాత సద్దుమణిగింది. ఐతే ఇప్పుడు దేవి చుట్టూ మరో వివాదం ముసురుకుంటున్నట్లు కనిపిస్తోంది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, అక్కినేని నాగార్జున ముఖ్య పాత్రల్లో తెరకెక్కిన కుబేర చిత్రానికి దేవినే మ్యూజిక్ డైరెక్టర్ అన్న సంగతి తెలిసిందే. ఇంకో పది రోజుల్లో ఈ సినిమా రిలీజ్ కావాల్సి ఉండగా.. ఇంకా కూడా పాటల పని పూర్తి కాలేదంటూ నిర్మాత సునీల్ నారంగ్ ఓ ఇంటర్వ్యూలో చెప్పడం అందరినీ షాక్‌కు గురి చేసింది. దేవి ఇంకా రెండు పాటలు ఇవ్వాల్సి ఉందని ఆయన వెల్లడించారు. దేవిని విమర్శించడం లాంటిదేమీ చేయలేదు కానీ.. ఇంకా రెండు పాటలు ఇవ్వాల్సి ఉందని మాత్రం సునీల్ చెప్పారు. ఇంకో పది రోజుల్లో రిలీజ్ ఉంటే ఇంకా పాటలు పెండింగ్‌లో పెట్టడం ఏంటనే చర్చ జరుగుతోంది. కుబేర అనౌన్స్ అయి మూడేళ్లయింది. సినిమా సెట్స్ మీదికి వెళ్లి కూడా ఏడాదిన్నర దాటుతోంది. ఇంత టైం ఉన్నా దేవి సాంగ్స్ పూర్తి చేయడానికి ఇంత టైం తీసుకోవడం ఆశ్చర్యమే. కుబేర ప్రమోషన్లు ఇంకా ఆశించిన స్థాయిలో ఊపందుకోలేదు. టీం బయటికి వచ్చి ప్రమోషన్లు చేయడానికంటే ముందు ఆన్ లైన్లో పాటలు తీసుకొచ్చే బజ్ ఎక్కువ.

## బీటలు వారుతున్న స్పై యూనివర్స్ ?



పదమూడేళ్ల క్రితం ఏక్ తా టైగర్‌కు వచ్చిన బ్రహ్మాండమైన స్పందన యష్ రాజ్ ఫిలింస్ ని మరిన్ని స్పై మూవీస్ తీసేందుకు ప్రేరేపించింది. టైగర్ జిందా హైతో మొదలుపెట్టి పఠాన్ దాకా అధిక శాతం సక్సెస్ అయినవే. అయితే టైగర్ 3 నుంచి హెచ్చరికలు మొదలయ్యాయి. ట్విస్టులు పక్కనపెడితే అన్ని కథల్లో ఒకటే పాయింట్ ఉండటం, అది కూడా పాకిస్థాన్ ని శత్రువుగా చూపించడమో లేదా అక్కడి అధినేతలు మంచివాళ్లనే స్థాయిలో కలరింగ్ ఇవ్వడమో, కారణం ఏదైతేనేం ప్రేక్షకుల్లో వీటి పట్ల ఆసక్తి తగ్గుతున్న వైనం కనిపించింది. వీటిని ఇక్కడితో ఆపేయాలని మూవీ లవర్స్ కోరుతూ వచ్చారు. వార్ 2 కూడా ఇదే తరహా బ్యాక్ డ్రాప్ లో రూపొందిన మల్టీస్టారరే. కాకపోతే జూనియర్ ఎన్టీఆర్ -హృతిక్ రోషన్ లాంటి అరుదైన కలయిక కావడంతో క్రేజ్ వచ్చింది. టీజర్ కు మిశ్రమ స్పందన దక్కినా రిలీజ్ నాటికి అంచనాలు వేరే స్థాయికి వెళ్ళిపోతాయనేది నిర్మాత ఆదిత్య చోప్రా నమ్మకం. ఇదిలా ఉండగా వందల కోట్ల బడ్జెట్ తో ప్లాన్ చేసుకున్న టైగర్ వర్సెస్ పఠాన్ ని యష్ సంస్థ డ్రాప్ చేసినట్టు ముంబై రిపోర్ట్. షారుఖ్, సల్మాన్ కలిసి ఫుల్ లెన్త్ మూవీ చేయడం అంచనాలు పెంచుతుంది కానీ దానికి స్పై నేపథ్యం సరికాదని భావించడం వల్ల పక్కనపెడుతున్నారని తెలిసింది జాన్ అబ్రహంతో అనుకున్న జిమ్ కూడా ఆపేశారట. వార్ 2 తర్వాత వచ్చే అలియా భట్ అల్ఫాతో ఈ సిరీస్ కు బ్రేక్ వేస్తారని తెలిసింది. కొత్త దర్శకులతో వేరే కథలు తయారు చేయించి అప్పుడు గూఢచారి నేపథ్యాన్ని కొనసాగించే ఆలోచనలో ఉన్నారట. సిద్దార్థ్ ఆనంద్, అయాన్ ముఖర్జీ, కబీర్ ఖాన్ లాంటి సీనియర్లను పక్కనపెట్టి ఫ్రెష్ టాలెంట్స్ ని ఎంకరేజ్ చేస్తారట.

# కన్నప్ప వివాదం..

## - మంచు విష్ణు వివరణ

మంచు ఫ్యామిలీకి వివాదాలు కొత్త కాదు. ఇటీవల అన్నదమ్ముల వివాదం ఎంత చర్చనీయాంశం అయిందో తెలిసిందే. ఇక సినిమాలకు సంబంధించి కూడా తరచుగా ఏదో ఒక కాంట్రవర్సీ చుట్టు ముడుతూనే ఉంటుంది. గతంలో దేనికైనా రెడీ సినిమా విషయంలో పెద్ద గొడవ జరిగిన సంగతి గుర్తుండే ఉంటుంది. ఆ సినిమాలో బ్రాహ్మణులను కించపరిచేలా సన్నివేశాలున్నాయంటూ ఆ వర్గం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దాని మీద పెద్ద రభస జరిగింది. ఇప్పుడు మరోసారి బ్రాహ్మణ సంఘాలు మంచు వారి సినిమా మీద దండెత్తాయి.



కన్నప్ప చిత్రంలో పిలక, గిలక అంటూ బ్రహ్మానందం, సప్తగిరి చేసిన బ్రాహ్మణ పాత్రలకు పేర్లు పెట్టడాన్ని ఈ సంఘాలు తప్పుబడుతున్నాయి. సినిమా నుంచి ఈ రెండు పాత్రలను తీసేయాలని.. లేదంటే కన్నప్పను ఆడనివ్వమని హెచ్చరిస్తున్నాయి. ఇటీవల గుంటూరు కన్నప్పకు సంబంధించిన ప్రమోషనల్ ఈవెంట్ జరగ్గా.. అదే రోజు అక్కడే నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ వివాదంపై మంచు విష్ణు తాజాగా స్పందించాడు. ఎవరి మనోభావాలూ దెబ్బ తీయకుండా కన్నప్ప సినిమాను తీర్చిదిద్దినట్లు మంచు విష్ణు స్పష్టం చేశాడు. సినిమా విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నామని.. హిందూ సంప్రదాయాలను గౌరవిస్తూ.. పరమశివుడిని భక్తితో చూపించామని విష్ణు చెప్పాడు. ప్రతి రోజూ షూట్‌కు ముందు భక్తితో పూజించి.. వేద పండితుల ఆశీర్వచనం తీసుకునేవాళ్లమని.. స్క్రిప్టు దశలోనే వేదాధ్యయనం చేసిన వారితో పాటు పలువురు ఆధ్యాత్మికవేతల్ల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించామని విష్ణు తెలిపాడు. భక్తి తత్వాన్ని వ్యాప్తి చేయడానికే కన్నప్ప సినిమా తీశామని.. అంతే తప్ప వివాదాల కోసం కాదని.. విడుదలయ్యే వరకు ప్రతి ఒక్కరూ ఓపికతో ఉండాలని.. ముందే ఒక నిర్ణయానికి రావడం సరికాదని విష్ణు అభిప్రాయపడ్డాడు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం బాధితులకు ఒక ఆర్థిక భరోసా

- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్

- 72 మంది లబ్దిదారులకు 24.31 లక్షల విలువగల చెక్కులు పంపిణీ



వేములవాడ, (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం బాధిత పేద ప్రజలకు ఒక ఆర్థిక భరోసా కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన వేములవాడ అర్బన్,రూరల్ మండలాల పరిధిలోని అర్హులైన 72 మంది లబ్ధిదారులకు రూ. 24.31 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "దేశంలో తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా అవతరించింది. రాష్ట్రం సాధిస్తున్న వైద్య–ఆరోగ్య రంగ పురోగతి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారింది," అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత "రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడం ద్వారా ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వ చిత్తశుద్ధిని స్పష్టంగా చూపించారు," అని తెలిపారు.ఇందులో భాగంగా మన ప్రాంతంలో ఇప్పటికే వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఎల్.ఓ.సి.ల ద్వారా రూ. 20 కోట్లకు పైగా మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. "పేద ప్రజలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది," అని ఆది శ్రీనివాస్ వెల్లడించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వేములవాడ పట్టణంలో శరవేగంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు

- వేములవాడ ను టెంపుల్ సిటీ గా తీర్చిదిద్దేందుకు కృషి
- రూ.150 కోట్ల వ్యయంతో ఈ ప్రాంతం అభివృద్ధి
- గత ప్రభుత్వం తప్పిదాలను సవరిస్తూ అభివృద్ధి చేస్తున్నాం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ మున్సిపల్ పరిధిలోని 7,8,11,12 వార్డుల్లో పలు సీసీ రోడ్లు,సైడ్ డ్రైన్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, మాజీ కౌన్సిలర్లు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ "వేములవాడ పట్టణ అభివృద్ధికి రూ. మూడు కోట్ల పైచిలుకు నిధులతో 28 వార్డుల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు నిర్మిస్తున్నాం. నేడు 7, 8, 11, 12 వార్డుల్లో పనులకు శంకుస్థాపన జరిపాం. మిగిలిన వార్డుల్లో కూడా త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. టెంపుల్ సిటీగా వేములవాడను తీర్చిదిద్దేందుకు కట్టుబడి పని చేస్తున్నాం. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. మురుగు నీటి సమస్యకు పరిష్కారం కోసం రూ. 9 కోట్ల ప్రణాళిక సిద్ధం చేసాం. త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయి. మూడవ బ్రిడ్జి నిర్మాణం విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దాం. నిర్వాసితులకు గత ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వలేదు. మేమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి రూ. 6 కోట్ల పరిహారం మంజూరు చేయించాం. వర్షాకాలం ముగిసిన వెంటనే బ్రిడ్జి నిర్మాణం ప్రారంభం అవుతుంది." అన్నారు.

### రాజన్న ఆలయ అభివృద్ధిపై మాట్లాడుతూ

"రూ. 76 కోట్లతో ఆలయ అభివృద్ధి పనుల టెండర్ ప్రక్రియ త్వరలోనే మొదలవుతుంది. నాలుగుసార్లు శృంగేరి వెళ్లి పీఠాధిపతుల అనుమతి తీసుకొచ్చాం. ప్రజల సూచనలతో అభివృద్ధికి కార్యాచరణ రూపొందించాం. ఇప్పటికే 2024-25 బడ్జెట్లో రూ. 50 కోట్లు, 2025-26 బడ్జెట్లో రూ. 100 కోట్లు కేటాయించారు. మొత్తంగా రూ. 150 కోట్ల బడ్జెట్ ఈ ప్రాంత అభివృద్ధికి వినియోగించబోతున్నాం."

"ఇండిగ్రేటెడ్ యంగ్ ఇండియా స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ. 200 కోట్లు మంజూరు చేశారు. గెలిచిన మొదటి 10 నెలల్లోనే సుమారు రూ. 1000 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించాం. అందరికీ విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఈ ప్రాంతాన్ని ముందుకు తీసుకెళ్తాం" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ వార్డుల్లోని సమస్యలను ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో వేములవాడ పట్టణం సాగిపోతుందని ఆయన అన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు పొలాస రాజేశం మృతి బాధాకరం

- మృతుని భౌతిక కాయానికి మనోహర్ రెడ్డి నివాళులు-ప్రగాఢ సంతాపం



వేములవాడ, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని బాలానగర్ కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు "పొలాస(వంటల)రాజేశం" మంగళవారం గుండె పోటుతో మరణించగా, రాజేశం భౌతిక కాయానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి నివాళులర్పించి, తెలంగాణ ఉద్యమకారుడు రాజేశం మృతి చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేస్తూ మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట నాయకులు బాలయ్య, రఘు రాం,శ్రీనివాస్, వెంకన్న, రాజు, దేవరాజు, విజయ్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి బాటలో ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పకొట్టాలి

- ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కాంగ్రెస్ పార్టీ గెలుపులో సామాజిక మాధ్యమాల పాత్ర కీలకం
- కష్టపడ్డ ప్రతి ఒక్కరి శ్రమకు గుర్తింపు లభిస్తుంది
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్



వేములవాడ, (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని ఎస్.ఆర్.ఆర్. గ్రాండ్ హోటల్లో జరిగిన వేములవాడ నియోజకవర్గ సోషల్ మీడియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గత ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ విజయానికి సోషల్ మీడియా వారియర్స్ పాత్ర ఎంతో కీలకమైంది. అప్పట్లో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దొరల పాలనపై గళం విప్పగా, ఆ సందేశాన్ని ప్రతి గ్రామానికీ చేరవేసింది మీరే," అని ప్రశంసించారు. ప్రస్తుతం ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతుండగా, సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం మరింత ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో స్కిల్ యూనివర్సిటీలు, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయడాన్ని ఆయన ప్రస్తావించారు. "ఇదే సమయంలో బీఆర్ఎస్ మాత్రం దుబాయ్ కేంద్రంగా వాట్సప్ యూనివర్సిటీలు నడిపిస్తూ దుష్ప్రచారానికి తెరతీస్తోంది," అంటూ విపక్షాల విమర్శలను ఆయన ఎండగట్టారు. ప్రతి ఒక్కరి శ్రమకు తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందని చెప్పారు. "సోషల్ మీడియా వారియర్స్‌గా పనిచేసిన వారిలో కొంత మందిని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌లుగా నియమించడం దీనికి ప్రత్యక్ష ఉదాహరణ," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి బొజ్జ మల్లేష్,జిల్లా కో-కన్వీనర్ కనికరపు రాకేష్,పట్టణ కన్వీనర్ ఎర్ర శ్రావణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల( ప్రశ్న న్యూస్) అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక మొదటి సారి జగిత్యాల జిల్లా ధర్మపురి పర్యటనలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్యాట్నీ నాలా పై నిర్మాణాలు తొలగించిన హైడ్రా

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా కమీషనర్ రంగనాథన్ కి రీయల్ ఫ్యాన్స్ ఎక్కువైయ్యారు.ఎక్కడ ప్రభుత్వం స్థలం, నాలా కబ్జా ఫిర్యాదు వచ్చిన నలఫ్హై ఎనిమిది గంటల్లో తొలగింపు. రోజు రోజుకీ కంప్లైంట్స్ సంఖ్య పెరిగిపోతున్న సందర్భంలో హైడ్రా యంత్రాంగం పని కానించేసి మరో పని పై ఫోకస్ చేస్తున్నారు. నెటిజన్ల ఫిర్యాదులే హైడ్రా యంత్రాంగం ఉరుకులు పరుగులు పెడుతున్నారు.అదిగాక రాబోయేది వర్షాకాలం చాలా సీరియస్ గా ఉన్నారు హైడ్రా కమీషనర్ రంగనాథన్.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ బేగంపేట ప్యాట్నీ నాలాను ఐదు రోజుల క్రితం రెండు భవనాలను కూల్చేసిన విషయం అందరికి తెలిసిందే! ఈ నేపథ్యంలో నిన్న మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్, కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్ తో పరిశీలించారు.ప్యాట్నీ నాలా వద్ద క్షేత్రస్థాయిలో పర్యటించి వర్షాకాలంలో తలెత్తుతున్న సమస్యను స్థానికుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. వర్షాకాలం వస్తే నాలాల నుండి కాలనీల్లోకి వరద నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులకు ఇక ఆ ఇబ్బందులకు హైడ్రా చెక్ పెట్టందని కమీషనర్ రంగనాథన్ పేర్కొన్నారు. అలాగే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న నాలాల పై గత రెండు రోజుల క్రితం డ్రోన్ ల ద్వారా సర్వే పూర్తి అయ్యిందన్నారు.

### ఎంతటి పెద్ద వాళ్ళైన హైడ్రా

దృష్టికి కబ్జా సమస్యలను తీసుకువచ్చినట్లు అయితే యుద్ధప్రాతిపదికన హైడ్రా యంత్రాంగం అక్కడికి చేరుకుంటుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. వర్షాకాలంలో మోకాళ్ళ లోతు నీరు కాలనీలలో ప్రవహించడం మూలంగా తమకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు రావడంతో నాలాను పరిశీలించినట్లు తెలిపారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నాలాల పై ఉన్న ఆక్రమణలను హైడ్రా గుర్తించిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.నాలా విస్తీర్ణం కూడా చిన్నగా ఉండడం మూలంగా ఇలాంటి సమస్య తలెత్తుతున్నట్లు తెలిపారు.నాలా పరివాహక ప్రాంతాలలో ఆక్రమణలను తొలగించామని స్పష్టం చేశారు.వర్షాకాలంలో కాలనీలలో నాలా పరివాహక ప్రాంతాలు నీట మునిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ దృష్టికి వచ్చిన తరుణంలో హైడ్రా కంటోన్మెంట్ బోర్డు యంత్రాంగంతో కలిసి సమస్య



పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అందిన ఫిర్యాదులతో సరి పెట్టకుండా డ్రోన్ ద్వారా చేసిన సర్వే నివేదిక ఆధారంగా త్వరలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నాలాల కబ్జాని వెలికితీసి అక్రమార్కుల పని పడుతామంటుంది హైడ్రా. ఈ కార్యక్రమంలో ఉత్తర మండలం ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు,కంటోన్మెంట్ హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్, అసిస్టెంట్ ఇంజనీర్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల పరిష్కార వేదిక : కర్ణ కుమార్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దేశవ్యాప్తంగా వివిధ కోర్టుల్లో 4,70 కోట్లు పైగా కేసులు పెండింగ్లో ఉన్నట్లు సమాచారం.ఈ ఏడాది మార్చు 21 నాటికి 25 కోర్టుల్లో మొత్తం పెండింగ్లో ఉన్న కేసులు సంఖ్య: 58, 94060.ఈ ఏడాది మార్చు 2 నాటికి సుప్రీంకోర్టులో పెండింగ్ కేసులు నమోదు అయ్యాయి.ఇలా దేశంలో ఉన్న ప్రతి రాష్ట్రంలో ఉన్న ఉన్నత న్యాయస్థానంలో సగటున రోజుకు కేసుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. అదిగాక పాతవే లెక్కకు మించి పెండింగ్లో కేసులు ఉండడంతో తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం "జాతీయ లోక్ అదాలత్ "పేరిట ప్రతి నెలా రెండో శనివారం ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిన్న జాతీయ లోక్ అదాలత్ ను అందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, రంగారెడ్డి జిల్లా కర్ణ కుమార్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. అలాగే ఈ నేల14 న(రెండవ శనివారం) రోజున రంగారెడ్డి జిల్లాలోని అన్ని కోర్ట్ లలో లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. రంగారెడ్డి జిల్లాలో 1 లక్ష 17 వేల కేసులు పెండింగ్ లో ఉన్నాయిని, ఇదివరకు కోర్ట్ ముందుకు రాని కేసులు కానీ కోర్ట్ లో పెండింగ్ లో ఉన్న కేసులు కానీ పరిష్కరించుకునే వీలుగా అలాగే రాజీ చేసుకునే వేదిక ఈ లోక్ అదాలత్ అన్నారు. న్యాయస్థానంలో పెండింగ్ లో ఉన్న కేసు లోక్ అదాలత్కు పంపబడి, ఆ తర్వాత పరిష్కరించబడి నట్లయితే, వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా కచ్చిదారులకు (పార్టీలకు) తిరిగి చెల్లించబడుతుంది. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, ఆర్థిక లావాదేవీలు సంబంధించిన కేసులుమోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, ఇతర రాజీకి వీలున్న కేసులు పరిష్కరించుకోవచ్చు.ఈ సదావకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, రంగారెడ్డి జిల్లా కర్ణ కుమార్ అన్నారు.



# హైడ్రా రాకతో షాపులు షేపులు మారుతాయా..?

- హస్మత్ పేట రహదారిని ఆనుకొని కొన్నేళ్లుగా పోరంబోకు స్థలంలో ఏధేచ్చేగా వ్యాపారాలు
- బోయిన్ పల్లి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సర్వే నెంబర్ "81" బ్లాక్ లిస్టులో పెట్టిన అధికారులు
- ఏకంగా ప్రవహిస్తున్న నాలా పైనే షాపుల నిర్మాణం, పట్టించుకొని బాలానగర్ రెవెన్యూ అధికారులు
- హైడ్రాకు ఫిర్యాదు చేయనున్న నెటిజన్లు,త్వరలో కూల్చివేతలు షోర్ అంటున్న స్థానికులు
- గత వరదల బాధలు చాలు, కంప్లైంట్స్ తో రేపటి ముప్పు తొలగును







**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ బోర్డులో దూకుడు పెంచింది.వారం రోజుల క్రితం కంటోన్మెంట్ పరిధిలో ఉన్న పైగా కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించి రెండు రోజుల్లోనే అక్రమాలను తొలగించేసిన హైడ్రా.ఈ నేపథ్యంలో హైడ్రా కమీషనర్ రంగనాథన్ ప్యాట్నీ నాలాను నిన్న మంగళవారం పరిశీలించారు.అలాగే మూడు రోజుల క్రితం జరిగిన హైడ్రా డ్రోన్ సర్వే పూర్తి చేసిన హైడ్రా అధికారులు.నివేదిక ఆధారంగా భవిష్యత్తులో నాలాల పై కబ్జా తొలగించే విధంగా ప్రణాళికలు రూపొందించారు. అదిగాక బోర్డు పరిధిలో ఉన్న ప్రజలు స్వచ్ఛందంగా హైడ్రా కమీషనర్ రంగనాథన్ కు నాలాల పై ఫిర్యాదులు చేస్తున్నారు. అసలు డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ ముఖ్య ఉద్దేశం "నాలాలు, పార్కులు, పుట్పాత్లు, రోడ్లు, చెరువులు, కుంటలు, బావులు ,ప్రభుత్వం స్థలాలు కబ్జాకు గురైనట్లు హైడ్రా దృష్టికి వస్తే చాలు నిర్మాణాలు తొలగింపే.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఆరో వార్డులో హాస్మత్ పేట రహదారి ఆనుకొని ప్రవహిస్తున్న నాలాను కబ్జా చేసిన అస్మదీయులు. బాలానగర్ మండలం పరిధిలో వచ్చే సర్వే నెంబర్ "81". దీన్ని ఆనుకొని ఉన్న సర్వే నెంబర్:70,80 పూర్తిగా పట్టా భూమి.కానీ దీన్ని పక్కన ఉన్న భూమి "బాలానగర్ రెవెన్యూ పరిధిలో వచ్చే పోరంబోకు స్థలం"హాస్మత్ పేట రహదారి ఆనుకొని గత కొన్నేళ్లు క్రితం వ్యాపార సముదాయాలు ఏర్పాటు అయ్యాయి.ఈ షాపులకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి ఎలాంటి నిర్మాణ అనుమతులు లేవు,అప్పటి బోర్డు అధికారుల నిర్లక్ష్యమే రహదారి ఆనుకొని ఉన్న షాపుల నిర్మాణాలు.అలాగే బోయిన్ పల్లి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సర్వే నెంబర్ 81 నీ బ్లాక్ లిస్టులో పెట్టిన అధికారులు.ఈ సర్వే నెంబర్ 81 లో ఎలాంటి రిజిస్ట్రేషన్ లు చేయరు. మరో విషయం ఏమిటంటే హాస్మత్ పేట రహదారిలో నిత్యం ట్రాఫిక్ జామ్ లతో ఇబ్బందులకు గురి అవుతున్నారు.పక్కనే ప్రైవేటు స్కూల్ లు ఉండడం వల్ల నిత్యం ట్రాఫిక్ జామ్ తో వాహనదారులు పరిషాన్ పడుతున్నారు. ఈ నాలా కబ్జా కొరల్లో నుంచి విముక్తి అయితే నాలా పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు గాలి పీల్చుకుంటారు, లేకపోతే రేపు రాబోయే వర్షాకాలంలో వరదలు భీభత్సంగా పడుతే మరో సారి పడవలు సిద్ధం చేసుకోవాలి బోర్డు అధికారులు. ప్రకృతికి ఎదురు పోతే ప్రళయం ముందు నుంచుంటే భారీగా మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాలాల కబ్జా కొరల నుంచి విముక్తి చేస్తే ప్రజల ప్రాణాలు కాపాడిన వారౌతారు. లేక పోతే గతంలో పడవలతో మరోసారి ప్రజలను కాపాడాల్సిన దుస్థితి దాపురిస్తుంది .హైడ్రా చేపట్టిన డ్రోన్ల సర్వే నివేదికలో భాగంగా హాస్మత్ పేట రహదారిని ఆనుకొని ఉన్న నాలా పై వెలిచిన అక్రమ నిర్మాణాలు వీలైనంత త్వరగా తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్
# జన్మదిన వేడుకలు





**నాచారం (ప్రశ్న న్యూస్)** జర్నలిజంలో వాస్తవాలను రాసే దమ్ము ధైర్యం ఉన్న ఉప్పల్ నియోజకవర్గం లోని ప్రముఖ సీనియర్ పాత్రికేయులు ఆంధ్రప్రభ శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శ్రీనివాసు ను శాలువతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీనివాస్ ఎంతో నిబద్ధత కల సీనియర్ జర్నలిస్ట్ అని స్థానిక ప్రజలకు సేవ చేయడంలో నాయకుల కంటే ముందుంటారన్నారు. ప్రజల సమస్యలను, అవినీతి, అక్రమాలను ఎప్పటికప్పుడు తన పత్రిక ద్వారా అందించడంలో ఆయనకు సాటి ఎవరూ లేరని పేర్కొన్నారు. అవినీతిపరుల కబ్జా నుండి ప్రభుత్వ భూములను చాలావరకు శ్రీనివాస్ కాపాడారని ఆయనకు ఆయనే సాటి అన్నారు. ఇప్పుడు జర్నలిజంలోకి వస్తున్న రిపోర్టర్లు ఆయనను మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అయోమయంలో సమాచార పౌర సంబంధాల శాఖ
# ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

- అర్థాంతరంగా మౌఖిక ఆదేశాలతో వారి సేవలను నిలిపివేయాలని హుకుం జారీ చేసిన ఉన్నతాధికారులు
- గత ప్రభుత్వ నోటిఫికేషన్ విడుదల చేయడమే వారికి శాపంగా మారిందా.?
- తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సంవత్సర కాలం నుంచి ఎదురుచూస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు
- సమాచార పౌర సంబంధాల శాఖ అవుట్సోర్సింగ్ ఉద్యోగులపై ప్రజా ప్రశ్నా ప్రత్యేక కథనం






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో సమాచార పౌర సంబంధాల శాఖ చాలా కీలకంగా పని చేస్తుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వాటి పనితీరు , ప్రజలలోకి తీసుకువెళ్లడం , ప్రభుత్వ పథకాలకు విస్తృత ప్రజాదారణ కలిగించడంలో ఈ శాఖ ముఖ్య భూమిక పోషిస్తుంది. ప్రస్తుతం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కమిషనర్ ఎస్ హరీష్ నేతృత్వంలో తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఈ శాఖ స్వయంగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వద్దే ఉండేది. గత అనేక సంవత్సరాలుగా ఈ శాఖలో ప్రత్యక్షంగా పరోక్షంగా నియామకాలు చేపట్టకపోవడంతో సిబ్బంది కొరత తీవ్రంగా ఉండేది. నూతన రాష్ట్ర ఏర్పాటు అనంతరం కొత్త జిల్లాలలో ప్రభుత్వ పథకాలు ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నా , మంత్రుల పర్యటన, జిల్లా కలెక్టర్ల పర్యటన కవరేజ్ చేయడం లో సిబ్బంది కొరత మరింత ఎక్కువైంది. దీనిని దృష్టిలో ఉంచుకొని బి ఆర్ ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు 2023 అక్టోబర్ 3 వ తేదీన జీవో నెంబర్ 1384 ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలోను కలిపి మూడు కేటగిరీలలో ( సహాయ పౌర సంబంధాల అధికారి జీతం 36,750 , పబ్లిసిటీ అసిస్టెంట్ జీతం 27,130 , ఆఫీస్ సబార్డినేట్ జీతం 15,600) రాష్ట్రవ్యాప్తంగా 88 ఉద్యోగాల నియామకానికి అనుమతులు ఇచ్చింది. దీంతో కొన్ని జిల్లాలలో నోటిఫికేషన్ రిలీజ్ కాగానే హడావుడిగా నియామకాలు చేపట్టడం జరిగింది మరికొన్ని జిల్లాలలో ఎన్నికల అనంతరం సక్రమంగా నియామకాలు చేపట్టడం జరిగింది. అయితే ఎన్నికల అనంతరం నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీధి పదవీకాలం మార్చ్ 31 తో ముగిసిపోవడంతో మరొక మూడు నెలలు అదనంగా పొడిగించారు..

### జీవో రెన్యువల్ అయినా ఉద్యోగాలు లేవు..

ఔట్సోర్సింగ్ వ్యవస్థలో ప్రతి సంవత్సరం వారికి సంబంధించిన జీవో రెన్యువల్ కావాలని అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ఆశతో ఎదురు చూస్తుంటారు సహజంగా ప్రతి సంవత్సరం కూడా రెన్యువల్ అవుతూనే వస్తుంది కానీ సమాచార శాఖలో పరిస్థితి విడ్డూరంగా ఉంది. వీరి పదవీకాలం మార్చి 31 నుంచి జూలై 31 తేదీ వరకు పొడిగించిన ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాలతో జూన్ మాసం వరకే విధులు నిర్వర్తించాలని హుకుం జారీ చేశారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం వీరి ఉద్యోగాలను రెన్యువల్ చేస్తూ జీవో నెంబర్ 1197 రిలీజ్ చేసింది కానీ ఉద్యోగులను మాత్రం విధుల్లోకి తీసుకోలేదు..

అప్పటినుంచి మూడు కేటగిరిలో పనిచేస్తున్న ఉద్యోగులు తమను విధులలోకి తీసుకుంటారనే ఆశాభావంతో సంవత్సర కాలం నుంచి ఎదురుచూస్తున్నారు అయినప్పటికీ వీరికి నిరాశే ఎదురవుతుంది.

నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన ఆరు ప్రభుత్వ పథకాల పబ్లిసిటీ , మంత్రుల అధికారిక పర్యటనలు, జిల్లా కలెక్టర్ , ముఖ్య అతిథుల పర్యటనాలను విస్తృత ప్రచారం ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నప్పటికీ సమాచార పౌర సంబంధాల శాఖపై ప్రభుత్వం ఎందుకు చిన్నచూపు చూస్తుందో అని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్ రిలీజ్ కావడం కొన్ని ప్రాంతాలలో అక్రమాలు చోటు చేసుకున్నాయని అందరిని నిలిపివేయడం ఎంతవరకు సమంజసం అవుతుందని , అక్రమాలు జరిగిన చోట చర్యలు తీసుకుని ఏ జిల్లాలలో అయితే నియామక ప్రక్రియ సజావుగా సాగిందో వారందరిని కొనసాగించాలని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ప్రత్యేక కమిషనర్ మా సమస్యపై దృష్టి సాధించి తమను విధుల్లోకి తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# 'జనం సాక్షి' ఎడిటర్ పై కేసు..

- ముమ్మాటికి పత్రికా స్వేచ్ఛపై దాడియే
- టియుడబ్ల్యూజే (ఐజెయు) ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్,మహమ్మద్ అజీమ్




**మెట్ పల్లి(ప్రశ్న న్యూస్)** జనం సాక్షి పత్రిక ఎడిటర్ మహ్మద్ ముజీబుల్ రెహమాన్ పై నమోదు చేసిన కేసు ముమ్మాటికి పత్రికా స్వేచ్ఛపై దాడిగా పరిగణించాల్సిందేనని ఆ కేసును వెంటనే ఎత్తివేయాలని టీయూడబ్ల్యూజే (ఐజెయు)ప్రింట్ మీడియా మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు అధ్యక్ష కార్యదర్శులు మంగళ వారం ఓ పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఎవరికైనా వ్యతిరేకంగా వార్తలు రాస్తే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయాలే కానీ అక్రమంగా కేసులు నమోదు చేయటం ఎంతవరకు సమంజసమని వారు విమర్శించారు. పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమంలో రెహమాన్ లేనప్పటికీ ఫ్యాక్టరీ యాజమాన్యం రెహమాన్ పై ఫిర్యాదు చేయడం, దానికి రాజోలి పోలీసులు కేసు నమోదు చేయడం కక్ష సాధింపు చర్యే నని పేర్కొన్నారు. ఇది ముమ్మాటికి పత్రిక స్వేచ్ఛపై దాడి చేయడమేనని, ప్రజా వ్యతిరేకత ను జనంసాక్షి పత్రికలో ప్రచురించడంతో ఫ్యాక్టరీ యాజమాన్యం తట్టుకోలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడిందని వారు ఆరోపించారు. జనం సాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసును విరమించుకోకుంటే రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని టీయూడబ్ల్యూజే (ఐజెయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు హెచ్చరించారు.

# పని చేసే వారికే కాంగ్రెస్ పార్టీలో వారికే పదవులు

- దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీలో పదవులు ఆశించేవారు కేవలం హామీలపైనే ఆధారపడకూడదని, నిబద్ధతతో పనిచేస్తేనే తగిన గుర్తింపు లభిస్తుందని ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్ అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేపట్టిన మంత్రివర్గ విస్తరణ దేశానికే ఆదర్శప్రాయంగా నిలిచిందని ఆయన కొనియాడారు. మంగళవారం పలు కార్యక్రమాల్లో దానం నాగేందర్ పాల్గొన్నారు. హిమాయత్‌నగర్‌లో సుమారు 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం, ఆదర్శ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో 150 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ మంత్రివర్గ కూర్పును చేపట్టారని తెలిపారు. "గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో కూడా ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎస్సీ, బీసీ వారికి మంత్రివర్గంలో పెద్దపీట వేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాలను, ఆయన ఆలోచనా విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నారు" అని అన్నారు. జీహెచ్ఎంసీ పరిధి నుంచి ఎవరికైనా మంత్రి పదవి దక్కే అవకాశం ఉందా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు దానం నాగేందర్ స్పందిస్తూ, దానికి ఇంకా సమయం ఉందని, అందరూ వేచి చూడాల్సి ఉంటుందని సూచించారు. మంత్రివర్గంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మంత్రులందరికీ ఆయన తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# సినిమా షూటింగ్‌లకు ఇకపై సింగిల్ విండోలోనే అనుమతులు

- తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి సినీ నగరంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తును ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని అధికారులను కేబినెట్ ఉపసంఘం ఆదేశించింది. మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి. శ్రీధర్‌బాబులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సినీరంగ ప్రముఖులు, అధికారులతో సమావేశమై కీలక అంశాలపై చర్చించింది.

### - సింగిల్ విండోతో షూటింగ్ అనుమతులు

జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది. సినిమా షూటింగ్‌లకు అవసరమైన పోలీస్, ఫైర్, మున్సిపాలిటీ వంటి వివిధ శాఖల అనుమతులన్నీ ఒకేచోట, సింగిల్ విండో పద్ధతిలో లభించేలా చూడాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. ఈ అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో (ఎఫ్‌డీసీ) ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు.

### - థియేటర్లలో ధరల నియంత్రణ

సినిమా థియేటర్లలో తినుబండారాల ధరలను కచ్చితంగా నియంత్రించాలని ఉప ముఖ్యమంత్రి, మంత్రులు అధికారులకు స్పష్టం చేశారు.

అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

### - భూముల కేటాయింపు, చిత్రపురి కాలనీపై సమీక్ష

గతంలో ప్రభుత్వం ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కేటాయించిన 50 ఎకరాల భూమిలో నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో వివరించాలని కేబినెట్ సబ్ కమిటీ అధికారులను కోరింది. అలాగే, సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీ సమస్యలపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని నిర్ణయించారు.



### - గద్దర్ ఫిలిం అవార్డుల నిర్వహణ

ఈ నెల 14న గద్దర్ పేరిట ఏర్పాటు చేసిన ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, సమాచార శాఖ కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హెూం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588